

వారికి ఏపీ గమ్యస్థానం: మంత్రి అనగాని

# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య   సంచలన దినపత్రిక



నష్టాల్లో ఉన్న ఆర్టీసీ డిపోలను లాభాల్లోకి తెచ్చే కార్యాచరణ రూపొందిస్తున్నాం

సంపుటి : 03   సంచిక : 272 ఎడిటర్ : ఈశ్వరయ్య  పేజీలు : 08, శుక్రవారం 14-11-2025  సెల్ : 9440912389, 9490315559   వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,

## ఉగ్రవాదం మన నగరాలపై దాడి చేయొచ్చేమో కానీ... మన ఆత్మలను కదిలించలేదు



ఢిల్లీ కారు పేలుడు ఘటనపై

ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు స్పందన

ఉగ్రవాదం మన స్థైర్యాన్ని దెబ్బతీయలేదని వ్యాఖ్య

ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు మద్దతు ప్రకటించిన ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి

దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన కారు పేలుడు ఘటనపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మిగతా 2లో

## మన దగ్గర అలాంటి ప్రతిభ లేదు



హెచ్-1బీ వీసా విధానాన్ని సమర్థించిన డొనాల్డ్ ట్రంప్

కొన్ని పరిశ్రమలకు విదేశీ ప్రతిభ ఎంతో అవసరమని వ్యాఖ్య

ట్రంప్ ప్రభుత్వమే హెచ్-1బీపై కఠిన చర్యలు తీసుకుంటున్న వేళ ప్రాధాన్యత సంతరించుకున్న వ్యాఖ్యలు

'ప్రాజెక్ట్ ఫైర్‌వాల్' పేరుతో 175 సంస్థలపై విచారణ చేపట్టిన కార్మిక శాఖ

హెచ్-1బీ వీసా విధానంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఓవైపు ఆయన ప్రభుత్వం ఈ వీసాలపై కఠిన చర్యలు తీసుకుంటుండగా, మరోవైపు దేశంలోని కొన్ని పరిశ్రమలకు విదేశీ ప్రతిభ ఎంతో అవసరమని ఆయన చెప్పడం గమనార్హం. అమెరికాకు కొన్ని ప్రత్యేక నైపుణ్యాలు కలిగిన నిపుణులు అవసరమని, వారిని విదేశాల నుంచి తీసుకురావాల్సిందేనని స్పష్టం చేశారు. ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన మిగతా 2లో

## వివేకా హత్య కేసులో లోతైన విచారణ జరగాలి



- మాజీ మంత్రి వైఎస్ వివేకా హత్య కేసులో కుట్ర కోణం దాగి ఉందని సీబీఐ కోర్టుకు వైఎస్ సునీత తరఫు న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా స్పష్టం చేశారు.
- ఈ నేపథ్యంలో ఈ కేసులో లోతైన దర్యాప్తు జరపాల్సి ఉందని కోర్టుకు ఆయన విన్నవించారు.

మాజీ మంత్రి వైఎస్ వివేకా హత్య కేసులో కుట్ర కోణం దాగి ఉందని సీబీఐ కోర్టుకు వైఎస్ సునీత తరఫు న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఈ కేసులో లోతైన దర్యాప్తు జరపాల్సి ఉందని కోర్టుకు ఆయన విన్నవించారు. మిగతా 2లో

నిఘా, భద్రతా దళాలే మన దేశానికి నిజమైన హీరోలు

విజయనగరంలో ఐసిస్ ఉగ్రకుట్రను భగ్నం చేసిన తీరును గుర్తుచేసిన పవన్

నకిలీ లౌకికవాదం, బుజ్జగింపు రాజకీయాలు ప్రమాదకరమని హెచ్చరిక

ప్రతి పౌరుడూ అప్రమత్తంగా ఉండాలని, దేశమే ప్రథమమని పిలుపు

రాష్ట్రంలో అటవీ భూములు అన్యాక్రాంతంపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సీరియస్ అయ్యారు.

ఈ మేరకు అటవీ భూముల పరిరక్షణపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.

ఫారెస్ట్ ల్యాండ్స్ ఆక్రమించిన వారి వివరాలను ప్రభుత్వ వెబ్‌సైట్ లో వెల్లడించాలని అన్నారు. ఎవరి ఆక్రమణలో ఎంత భూమి ఉంది.. వారిపై నమోదైన కేసుల వివరాలు కూడా ప్రజలకు తెలియాలన్నారు.అటవీ ఆస్తులు కబ్జా చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.

పెద్దిరెడ్డి కుటుంబానికి అడవుల్లో వారసత్వ భూములెలా వచ్చాయని ప్రశ్నించారు.

మంగళంపేట ఫారెస్ట్ ల్యాండ్స్ ఆక్రమణపై విజిలెన్స్ రిపోర్టులను ప్రాతిపదికగా తీసుకుని ముందుకు వెళ్లాలని అధికారులకు సూచించారు.

రాజకీయాలకు అతీతంగా భావితరాలకు ప్రకృతి సంపదను అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని పవన్ కళ్యాణ్ అన్నారు.

దేశ భద్రత, అంతర్గత ముప్పులపై ఆయన తన సోషల్ మీడియా పోస్టులో కీలకమైన వ్యాఖ్యలు చేశారు.

### నిశ్శబ్దంగా సేవ చేసే వీళ్లే

# నిజమైన దేశభక్తులు

**అటవీ ఆస్తులను కబ్జా చేస్తే కఠిన చర్యలు**

**దేశ భద్రత అందరి బాధ్యత**

**దేశ భద్రతను ప్రాంతీయ పార్టీలు విస్మరించవద్దు**

రాష్ట్రంలో అటవీ భూములు అన్యాక్రాంతంపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సీరియస్ అయ్యారు. ఈ మేరకు అటవీ భూముల పరిరక్షణపై మిగతా 2లో

రాజకీయాలకు అతీతంగా భావితరాలకు ప్రకృతి సంపదను అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని పవన్ కళ్యాణ్ అన్నారు.దేశ భద్రత కేవలం కేంద్ర ప్రభుత్వానికో, ఢిల్లీలోని కొందరికో పరిమితమైన అంశం కాదని, గ్రామ పంచాయతీ నుంచి రాజధాని వరకు ప్రతి ఒక్కరి సమష్టి బాధ్యత అని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.



### భక్తుల మనోభావాలను

## దెబ్బతీయొద్దు



- సిట్ విచారణకు సహకరించానని టీటీడీ మాజీ ఈవో ధర్మారెడ్డి తెలిపారు.
- సిట్ అడిగిన అన్ని ప్రశ్నలకు సవివరంగా సమాధానం చెప్పానన్నారు.
- గతంలో టీటీడీలో పనిచేసిన అధికారులను ప్రశ్నించినట్టే తానను కూడా విచారించారన్నారు.

సిట్ విచారణకు సహకరించానని టీటీడీ మాజీ ఈవో ధర్మారెడ్డి తెలిపారు. సిట్ అడిగిన అన్ని ప్రశ్నలకు మిగతా 2లో

### జాగృతి సంస్థతో పెట్టుకున్న వాళ్లు

## ఇబ్బందులు ఎదుర్కోక తప్పదు

ప్రజా సమస్యలు గుర్తించి ప్రభుత్వంతో పరిష్కారం చేయించడమే జాగృతి లక్ష్యమన్న కవిత

నల్గొండ జిల్లాలో కీలక నేతలు ఉన్నా అభివృద్ధిలో వెనుకబడిందన్న కవిత

జిల్లా కేంద్రంలో ఉన్న తన ఫ్లెక్సీని చించివేయడం సరికాదన్న కవిత



తెలంగాణ జాగృతి సంస్థతో పెట్టుకున్నవారు ఇబ్బందులు ఎదుర్కోక తప్పదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. నల్గొండ జిల్లా కేంద్రంలోని మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని సందర్శించిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ, ప్రజా సమస్యలను గుర్తించి ప్రభుత్వంతో పరిష్కారం చేయించడమే తెలంగాణ జాగృతి లక్ష్యమని అన్నారు. ఆసుపత్రుల్లో సిబ్బంది సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ, పూర్తిస్థాయిలో వసతులు లేకపోవడం బాధాకరమని ఆమె పేర్కొన్నారు.జిల్లాలో పెండింగులో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆమె ఆరోపించారు. జిల్లాలో ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి లాంటి పెద్ద నాయకులు ఉన్నప్పటికీ, జిల్లా అభివృద్ధిలో వెనుకంజలో ఉందని విమర్శించారు. మిగతా 2లో

పాలకవీడు మండలం అంటేనే కాంగ్రెస్ కు కంచుకోట అని, కష్టకాలంలో నాకు అండగా ఉన్న ప్రజలందరికీ కృతజ్ఞుడని... మీ ఉత్తమన్న ఈ ప్రాంత ప్రజల జీవితాలలో వెలుగులు నింపేందుకు నిరంతరం కృషి చేస్తానని..ఇంకా ఈ ప్రాంతానికి కావాల్సిన అభివృద్ధి అంతా చేస్తానని రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి యన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు.

పాలకవీడు మండలంలోని, మూసి ఒడ్డు సింగారం గ్రామంలో రూ. 01.08 కోట్లతో మూసి ఒడ్డు సింగారం నుంచి రోళ్ల వారి గూడెం వరకు బీటి రోడ్డు,యల్లాపురం గ్రామంలో రూ. 03.02 కోట్లతో 33/11 కెవి సబ్ స్టేషన్ నిర్మాణానికి అలాగే బెట్టే తండా గ్రామంలో రూ. 03.50 కోట్లతో బెట్ట తండా నుంచి శూన్య పహాడ్ వరకు బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

గిరిజనులు ఎక్కువగా ఉండే పాలక వీడు మండలం లో రూ.400 కోట్లతో 10,000 ఎకరాలకు నీరు అందించే జవహర్ జానపహాడ్ లిఫ్ట్ ఇరిగేషన్, బెట్టే తండా లిఫ్ట్ ఇరిగేషన్ పనులు త్వరలో పూర్తయి గిరిజన రైతులకు సాగునీరు అందజేసి మండలాన్ని సస్యశ్యామలం చేస్తానన్ని తెలిపారు.

ప్రజా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి వ్యవసాయ, గృహ అవసరాలకు ఎలాంటి అంతరాయం లేకుండా మెరుగైన విద్యుత్ సేవలు అందించేందుకు నూతన సబ్ స్టేషన్ లు నిర్మించామని మంత్రి తెలిపారు.

### పాలకవీడు ప్రజలు కష్టకాలంలో నాకు

# అండగా ఉన్నారు

**పేదలు కడుపు నిండా తినేలా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం**

**20 రోజుల్లో కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణ పనులు ప్రారంభం**

**పునరుద్ధరణ కోసం అవసరమైన పరీక్షలు మొదలు పెడతాం**

**డిజైన్, క్వాలిటీ లోపాలపై నివేదికల ఆధారంగా ముందుకు వెళ్తాం**



కావాల్సిన అభివృద్ధి అంతా చేస్తానని రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి యన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు. పాలకవీడు

పాలకవీడు మండలం అంటేనే కాంగ్రెస్ కు కంచుకోట అని, కష్టకాలంలో నాకు అండగా ఉన్న ప్రజలందరికీ కృతజ్ఞుడని... మీ ఉత్తమన్న ఈ ప్రాంత ప్రజల జీవితాలలో వెలుగులు నింపేందుకు నిరంతరం కృషి చేస్తానని..ఇంకా ఈ ప్రాంతానికి మండలంలోని, మూసి ఒడ్డు సింగారం గ్రామంలో రూ. 01.08 కోట్లతో మూసి ఒడ్డు సింగారం నుంచి రోళ్ల వారి గూడెం వరకు బీటి రోడ్డు,యల్లాపురం మిగతా 2లో

## దేశ భద్రతను దెబ్బతీయాలనే శక్తుల ప్రయత్నమే ఇది



- దేశ రాజధాని ఢిల్లీ నగరంలో సోమవారం సాయంత్రం భారీ పేలుడు చోటు చేసుకొని 13 మంది ప్రాణాలు కోల్పోయారు.
- ఢిల్లీలో జరిగిన ఉగ్రవాద పేలుడు ఘటన దేశ వ్యతిరేక శక్తుల కుతంత్రమేనని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.
- ఈ దాడి దేశంలో శాంతిని భంగం చేసేందుకు, భారత ప్రగతిని అడ్డుకునేందుకు ఉద్దేశపూర్వకంగా చేసిన చర్య అని పేర్కొన్నారు.

దేశ రాజధాని ఢిల్లీ నగరంలో సోమవారం సాయంత్రం భారీ పేలుడు మిగతా 2లో

## కశ్మీరీ ముస్లింలు అందరూ ఉగ్రవాదులు కారు



- ప్రతి కశ్మీరీ ముస్లింను ఉగ్రవాదిగా చూడొద్దన్న ఒమర్ అబ్దుల్లా
- ఢిల్లీ పేలుళ్ల నేపథ్యంలో కశ్మీర్ ప్రజలపై వివక్ష వద్దని సూచన
- అమాయకులను చంపడాన్ని ఏ మతమూ సమర్థించదని వ్యాఖ్య

ఢిల్లీలో ఇటీవల జరిగిన బాంబు పేలుడు నేపథ్యంలో జమ్మూకశ్మీర్‌కు చెందిన వారిపై, ముఖ్యంగా కశ్మీరీ ముస్లింలపై వివక్ష చూపించే ప్రమాదం ఉందని మిగతా 2లో

### మీరు ఆరోపణలు చేసి తర్వాత

## వెనక్కి తగ్గడంలో నిపుణులు.

**చేసిన ఆరోపణలు నిరూపించండి**

శేషాచల అటవీ ప్రాంతంలో భూకబ్జాలపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేసిన బహిరంగ ఆరోపణలు రాజకీయ వర్గాల్లో పెద్ద చర్చకు దారితీశాయి. జనసేన పార్టీ 'బిగ్ ఎక్స్‌పోజ్'గా ప్రచారం చేసిన ఈ విషయం ఇప్పుడు కొత్త మలుపు తిరిగింది.



శేషాచల అటవీ ప్రాంతంలో భూకబ్జాలపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేసిన బహిరంగ ఆరోపణలు మిగతా 2లో

### అమీర్‌పేట కోచింగ్ సెంటర్లు 3 నెలల

## శిక్షణతోనే అవకాశాలు కల్పిస్తున్నాయి

**అమరావతిలో 'హయ్యర్ ఎడ్యుకేషన్ కాంక్లేవ్ - 2025'**

భారత్ 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారడమే లక్ష్యమని వెల్లడి

ఉన్నత విద్యారంగంలో సంస్కరణలు అత్యవసరని ఉద్ఘాటన

నైపుణ్యాల కొరతను అధిగమించేందుకు స్కిల్ సెన్సస్



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనికతతో భారతదేశం త్వరలోనే 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని, అయితే మన అసలైన మిగతా 2లో

## ఉగ్రవాదం మన నగరాలపై దాడి చేయొచ్చేమో కానీ... మన ఆత్మలను కదిలించలేదు

ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ కష్టకాలంలో భారత్‌కు, ప్రధాని నరేంద్ర మోదీకి తమ దేశం అండగా నిలుస్తుందని ఆయన భరోసా ఇచ్చారు.సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా నెతన్యాహు స్పందించారు. "ప్రియ మిత్రుడు నరేంద్ర మోదీకి, ధైర్యవంతులైన భారత ప్రజలకు.. నేను, నా భార్య సారా, ఇజ్రాయెల్ ప్రజల తరఫున బాధితుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాము. ఈ దుఃఖ సమయంలో ఇజ్రాయెల్ మీకు అండగా నిలుస్తుంది" అని వివరించారు. భారత్, ఇజ్రాయెల్ ప్రాచీన నాగరికతలకు నిదర్శనాలని, శాశ్వత సత్యాలపై నిలబడినవని ఆయన పేర్కొన్నారు. "ఉగ్రవాదం మన నగరాలపై దాడి చేయగలదేమో కానీ, మన ఆత్మలను ఎప్పటికీ కదిలించలేదు. మన దేశాల వెలుగు.. శత్రువుల చీకటిని మించి ప్రకాశిస్తుంది" అని నెతన్యాహు తన సందేశంలో ఉద్ఘాటించారు.ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి గిడియాన్ సార్ కూడా ఈ దాడిని ఖండించారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలుపుతూ, ఉగ్రవాదంపై పోరాటంలో భారత్‌కు తమ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

## మన దగ్గర అలాంటి ప్రతిభ లేదు

ఒక ఇంటర్వ్యూలో ట్రంప్‌ను హెచ్-1బీ వీసాలపై ప్రశ్నించారు. మీ ప్రభుత్వం ఈ వీసాలకు ప్రాధాన్యత తగ్గిస్తోందా అని అడగ్గా, ఆయన బదులిస్తూ "దేశంలోకి ప్రతిభను తీసుకురావాల్సిందే" అని అన్నారు. ఇంటర్వ్యూ చేస్తున్న లారా ఇంగ్రహమ్ "మన దగ్గర చాలా ప్రతిభ ఉంది" అనగా, ట్రంప్ వెంటనే "లేదు, మన దగ్గర లేదు" అని బదులిచ్చారు.' 'నిరుద్యోగ జాబితాలో ఉన్న ఒకరిని తీసుకొచ్చి, ఫ్యాక్టరీలో క్షిపణులు తయారు చేయమని చెప్పలేం కదా? కొన్ని నైపుణ్యాలు మన దగ్గర లేవు. ప్రజలు నేర్చుకోవాలి" అని ట్రంప్ వివరించారు.అయితే, సెప్టెంబర్‌లో ట్రంప్ ప్రభుత్వం హెచ్-1బీ వీసాలపై కఠిన నిబంధనలు విధిస్తూ ఒక ప్రకటన జారీ చేసింది. దరఖాస్తు రుసుమును ఏకంగా లక్ష డాలర్లకు పెంచింది. దీనికితోడు, గత వారంలో అమెరికా కార్మిక శాఖ 'ప్రాజెక్ట్ ఫైర్‌వాల్' పేరుతో ఒక కార్యక్రమాన్ని ప్రారంభించింది.

## దేశ భద్రతను దెబ్బతీయాలనే శక్తుల ప్రయత్నమే ఇది

చోటు చేసుకొని 13 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనతో యావత్ దేశం ఒక్కసారిగా ఉలిక్కిపడింది.వెంటనే విచారణ ప్రారంభించిన పోలీసులు ఉగ్రవాదుల ఆత్మాహుతి దాడిగా నిర్ధారించారు. అలాగే ఈ కేసును ఎన్‌ఐఏ కు అప్పగింగచా వేగంగా విచారణ కొనసాగుతోంది. అయితే ఈ షాకింగ్ ఘటనపై తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు స్పందిస్తూ.. దిల్లీలో జరిగిన ఉగ్రవాద పేలుడు ఘటన దేశ వ్యతిరేక శక్తుల కుతంత్రమేనని తీవ్ర స్థాయిలో మండి పడ్డారు. అలాగే ఈ దాడి దేశంలో శాంతిని భంగం చేసేందుకు, భారత ప్రగతిని అడ్డుకునేందుకు ఉద్దేశపూర్వకంగా చేసిన చర్య అని పేర్కొన్నారు. భారత ప్రభుత్వం ఈ ఘటనను ఉగ్రవాద చర్యగా నిర్ధారించిందని ఆయన తెలిపారు.పాకిస్తాన్, జిహాదీ మద్దతుదారులు ఈ దాడికి కారణమని ఆరోపిస్తూ, దేశ భద్రతను దెబ్బతీయాలనే శక్తుల ప్రయత్నమే ఇది అని రాంచందర్ రావు అన్నారు. జాతీయా మీడియా సంస్థతలో ఆయన మాట్లాడుతూ.. ఈ ఘటనను వెలుగులోకి తీసుకువచ్చిన దర్యాప్తు సంస్థల పనితీరు ప్రశంసనీయమని అభిప్రాయపడ్డారు.

## కశ్మీరీ ముస్లింలు అందరూ ఉగ్రవాదులు కారు

ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి కశ్మీరీ ముస్లిం ఉగ్రవాది కాదని, ప్రజలందరినీ ఒకే కోణంలో చూడవద్దని ఆయన స్పష్టం చేశారు. కేవలం కొద్దిమంది చేసే తప్పులకు మొత్తం సమాజాన్ని నిందించడం సరికాదన్నారు.ఎర్రకోట మెట్రో స్టేషన్ సమీపంలో జరిగిన పేలుడులో 13 మంది మరణించగా, అనేక మంది గాయపడిన సంగతి తెలిసిందే. ఈ దారుణ ఘటనను తీవ్రంగా ఖండించిన ఒమర్ అబ్దుల్లా, అమాయక ప్రజలను ఇంత క్రూరంగా చంపడాన్ని ఏ మతమూ సమర్థించదని అన్నారు. గురువారం జమ్మూలో విలేకరులతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు."మనం ఒక విషయం గుర్తుంచుకోవాలి. జమ్మూకశ్మీర్‌లోని ప్రతి పౌరుడూ ఉగ్రవాది కాదు, ఉగ్రవాదులతో సంబంధం ఉన్నవాడూ కాదు. శాంతి, సోదరభావాన్ని దెబ్బతీసేది కేవలం కొద్దిమంది మాత్రమే. మనం కశ్మీరీలందరినీ, ప్రతి కశ్మీరీ ముస్లింను ఉగ్రవాదిగా చూస్తే, ప్రజలను సరైన మార్గంలో నడిపించడం కష్టమవుతుంది" అని ఒమర్ వివరించారు. ఈ పేలుడు వెనుక ఉన్న అసలైన దోషులను గుర్తించి కఠినంగా శిక్షించాలని, అయితే విచారణ పేరుతో అమాయకులను వేధించవద్దని ఆయన డిమాండ్ చేశారు.

## భక్తుల మనోభావాలను దెబ్బతీయొద్దు

సవివరంగా సమాధానం చెప్పానన్నారు. గతంలొ టీటీడీలో పనిచేసిన అధికారులను ప్రశ్నించినట్టే తానను కూడా విచారించారన్నారు. కొత్త ప్రసార మాధ్యమాల్లో అవాస్తవాలు వేస్తున్నారని.. విచారణకు సంబంధించిన అవాస్తవాల ప్రసారంతో ప్రజలను పక్కదారి పట్టించవద్దన్నారు. భక్తుల మనోభావాలను దెబ్బతీయొద్దని ధర్మారెడ్డి అన్నారు.టీటీడీ నెయ్యి వ్యవహారంలో సీబీఐ నేతృత్వంలోని సిట్ టీటీడీ మాజీ ఈవో ఏవీ ధర్మారెడ్డిని నిన్న (మంగళవారం, నవంబర్ 11) కూడా విచారణ చేశారు. తిరుపతి అలిపిరి సమీపంలోని భూదేవి కాంప్లెక్స్‌లోని సీబీఐ కార్యాలయంలో జరిగిన విచారణకు ధర్మారెడ్డి హాజరయ్యారు. తిరుపతి అలిపిరి సమీపంలోని భూదేవి కాంప్లెక్స్‌లోని సీబీఐ కార్యాలయంలో జరిగిన విచారణకు మంగళవారం ఉదయం 10:58 గంటలకు ధర్మారెడ్డి హాజరయ్యారు. మధ్యాహ్నం 2 గంటలకు భోజన విరామం ఇచ్చారు.భోజన విరామ సమయంలో మీడియా సిబ్బంది మాట్లాడండి.. అని కోరగా ధర్మారెడ్డి మీడియా ముందుకు వచ్చి ఫొటోలు వీడియోలు తీసుకోమని చెప్పారు. ఇదే సమయంలో జనసేన పార్టీ బహిష్కృత నేత కిరణ్ రాయల్ సిట్ కార్యాలయం వద్ద ఓవర్ యాక్షన్ చేశారు. ఎవరో తెచ్చిన లడ్డూలను తానే తిరుమల నుంచి తెచ్చా.. ధర్మారెడ్డికి ఇస్తా అంటూ హల్‌చల్ చేశారు. పబ్లిసిటీ స్టంట్ కోసమే కిరణ్ రాయల్ అక్కడకు వచ్చినట్లు తెలుస్తోంది. అనంతరం ధర్మారెడ్డి భోజనానికి వెళ్లి.. 3.10 గంటలకు తిరిగి విచారణకు హాజరయ్యారు. రాత్రి 9.15 గంటల వరకు విచారణ కొనసాగింది. ఇవాళ కూడా ధర్మారెడ్డి విచారణకు హాజరయ్యారు.

## వివేకా హత్య కేసులో లోతైన విచారణ జరగాలి

అలా కాకుంటే అసలు దోషులు తప్పించుకునే ప్రమాదం ఉందని ఆయన కోర్టుకు విన్నవించారు. అలాగే ఈ కేసులో లోతైన దర్యాప్తు జరిపితే ఇప్పటి వరకు వెలుగు చూడని పలు సంచలన విషయాలు బయటకు వస్తాయని కోర్టుకు తెలిపారు.ఈ కేసులో సప్లిమెంటరి ఛార్జ్‌షీట్ దాఖలు చేసేలా సీబీఐని ఆదేశించాలని కోర్టును సునీత తరపు న్యాయవాది లూథ్రా కోరారు. ?వివేకా హత్య కేసులో లోతైన దర్యాప్తు జరపాలంటూ ఆయన కుమార్తె వైఎస్ సునీత గతంలో సీబీఐ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై గురువారం విచారణ జరిగింది. ఈ సందర్భంగా సునీత తరఫు న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా.. తన వాదనలు వినిపించారు. తదుపరి విచారణను రేపటికి అంటే.. శుక్రవారానికి కోర్టు వాయిదా వేసింది. రేపు నిందితుల తరఫున వాదనలు కొనసాగనున్నాయి.2019, మార్చి 14వ తేదీ అర్ధరాత్రి ఉమ్మడి కడప జిల్లాలోని పులివెందుల్లోని స్వగృహంలో వైఎస్ వివేకానందరెడ్డి దారుణ హత్యకు గురయ్యారు. తొలుత ఆయన గుండె పోటుతో మరణించారంటూ మీడియాలో వార్త కథనాలు ప్రసారమయ్యాయి. కానీ వైఎస్ వివేకానందరెడ్డి మృతదేహానికి పోస్ట్‌మార్టం నిర్వహించాలని ఆయన కుమార్తె వైఎస్ సునీత నిర్ణయించారు. దీంతో వైఎస్ వివేకా దారుణ హత్యకు గురైనట్లు పోస్ట్‌మార్టం నివేదికలో స్పష్టమైంది. ఈ కేసును సీబీఐకి అప్పగించాలంటూ ఆమె కోర్టును ఆశ్రయించారు. దాంతో కోర్టు ఆదేశాలతో ఈ కేసు దర్యాప్తు సీబీఐ చేతిలోకి వెళ్లింది.

## వారికి ఏపీ గమ్యస్థానం: మంత్రి అనగాని

రేపు, ఎల్లుండి జరగబోయే సీసీఐ పార్టనర్‌షిప్ సమ్మిట్ రాష్ట్ర రూపురేఖలు మార్చనుందని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. రాష్ట్ర జీడీపీని పెంచడంలో దోహదం చేస్తుందన్నారు. వేగంగా బిజినెస్ చేయాలనుకునే వారు ఏపీని గమ్యస్థానంగా ఎంచుకుంటున్నారు. పెట్టుబడులన్నీ గ్రౌండ్ అయ్యే విధంగా కాలానుగుణ కార్యాచరణ కూడా చేపడతామని చెప్పారు. ఉద్యోగాల కల్పనకు పరిశ్రమలకు భూములిస్తుంటే వైసీపీ దుర్మార్గపు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. వారి హయాంలో అన్ని భూ కబ్జాలు.. భూ దోపిడీలే అంటూ వ్యాఖ్యలు చేశారు. అందుకే అప్పుడు పారిపోయిన కంపెనీలు తిరిగి ఇప్పుడు వస్తున్నాయని మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు.

## నష్టాల్లో ఉన్న ఆర్టీసీ డిపోలను లాభాల్లోకి తెచ్చే కార్యాచరణ రూపొందిస్తున్నాం

నష్టాల్లో ఉన్న డిపోలను లాభాల్లోకి తెచ్చేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆర్టీసీ ఆదాయం పెంచే మార్గాలను అన్వేషించాలని అధికారులను మంత్రి ఆదేశించారు.ఆర్టీసీ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కొత్త కాలనీలకు రూట్‌లు పెంచే విషయమై అధ్యయనం చేయాలని సూచించారు. కారుణ్య నియామకాల కింద ఎంపికైన కండక్టర్ల ప్రొవిజన్ పీరియడ్ రెండేళ్లకు తగ్గించాలని అన్నారు.నష్టాల్లో ఉన్న ఆర్టీసీ డిపోలు లాభాల్లోకి వచ్చేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఆరాంఘర్ బస్సు టెర్మినల్ కోసం పోలీసు శాఖ భూములపై చర్చించాలని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో కొత్త డిపోలకు స్థల పరిశీలన చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. బస్సు ప్రమాదాలను తగ్గించడానికి డ్రైవర్ మానిటరింగ్ సిస్టం అమలు చేస్తామని అన్నారు. త్వరలో ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లతో జూమ్ మీటింగ్ నిర్వహిస్తామని తెలిపారు.

# పాలకవీడు ప్రజలు కష్టకాలంలో నాకు అండగా ఉన్నారు

పాలకవీడు ప్రజలు కష్టకాలంలో నాకు అండగా ఉన్నారు గ్రామంలో రూ. 03.02 కోట్లతో 33/11 కెవి సబ్ స్టేషన్ నిర్మాణానికి అలాగే బెట్టే తండా గ్రామంలో రూ. 03.50 కోట్లతో బెట్టె తండా నుంచి శూన్య పహాడ్ వరకు బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ గిరిజనులు ఎక్కువగా ఉండే పాలక వీడు మండలం లో రూ.400 కోట్లతో 10,000 ఎకరాలకు నీరు అందించే జవహర్ జానపహాడ్ లిఫ్ట్ ఇరిగేషన్, బెట్టే తండా లిఫ్ట్ ఇరిగేషన్ పనులు త్వరలో పూర్తయి గిరిజన రైతులకు సాగునీరు అందజేసి మండలాన్ని సస్యశ్యామలం చేస్తానన్ని తెలిపారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి వ్యవసాయ, గృహ అవసరాలకు ఎలాంటి అంతరాయం లేకుండా మెరుగైన విద్యుత్ సేవలు అందించేందుకు నూతన సబ్ స్టేషన్ లు నిర్మించామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్పి కె.నరసింహ, ఆర్డీఓ శ్రీనివాసులు, పీఆర్ ఈ ఈ వెంకటయ్య, టిజిఎస్ పీడిసియల్ డిఈ వెంకటకిష్టయ్య, సీఐ చరమందరాజు, తహసీల్దార్ కమలాకర్ ఎంపీడీఓ లక్ష్మి మాజీ ఎంపీపీ భూక్య గోపాల్ మాజీ జెడ్పిటిసి మాలోతు బుజ్జి మోతిలాల్ మండల పార్టీ అధ్యక్షులు ఎన్.వి సుబ్బారావు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బెల్లంకొండ నరసింహరావు బైరెడ్డి జితేందర్ రెడ్డి పిడమర్తి ప్రేమ్ కుమార్ సైదా నాయక్, వివిధ శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.ప్రజల మేలు కోరి పేద వారు కడుపు నిండా తినేలా సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ప్రజా ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అని తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల, భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గడ్డిపల్లి, పొనుగోడు గ్రామాల్లో పలు రహదారులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామని, 200 యూనిట్ల ఉచిత కరెంట్ అందజేస్తున్నామని, త్వరలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు.గడ్డిపల్లి గ్రామంలో గడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాల వరకు 8.28 కోట్లతో బీటీ డబల్ రోడ్డు నిర్మాణ పనులకు, పొనుగోడు గ్రామంలో పొనుగోడు పాత బస్టాండ్ నుంచి మెయిన్ రోడ్ వరకు 50 లక్షల రూపాయలతో నిర్మించే 700 మీటర్ల రోడ్డుకు, పొనుగోడు గ్రామం నుండి అప్పన్నపేట వరకు 3.15 కోట్ల రూపాయలతో 4.5 కి. మీ.ల బీటీ రోడ్డు నిర్మాణానికి,మల్లయ్యగూడెం గ్రామం లో మల్లయ్య గూడెం నుండి పాత నేరేడుచర్ల వరకు 70 లక్షలతో నిర్మించే బి టి రోడ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.అనంతరం గరిడేపల్లి మండల కేంద్రం లో గరిడేపల్లి నుండి అలింగాపురం వరకు 15.5 కి. మీ దూరాన్ని 30 కోట్ల రూపాయలతో నిర్మించిన డబులు బి టి రోడ్ ను ప్రారంభించారు.30 కోట్లతో నాణ్యత తో గరిడేపల్లి - అలింగాపురం రోడ్డు నిర్మించామని, రైతులు ట్రాక్టర్స్ వీల్స్ తో రోడ్డు పై వెళ్లకుండా ప్రతి ఒక్కరు భాద్యత తీసుకోవాలని అన్నారు.అంతే కాకుండా గరిడేపల్లి మండలంలో 200 కోట్లతో గడ్డిపల్లి లో యంగ్ ఇండియా రెసిడెన్సీ యల్ స్కూల్, కోదాడ - జడ్చర్ల జాతీయ రహదారిని,గరిడేపల్లి మండల్లాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. అంతకుముందు పొనుగోడు చెరువులో ఉచిత చేపల పంపిణి పథకాన్ని ప్రారంభించి చేప పిల్లలను చెరువులోకి విడుదల చేసారు.ఈ కార్యక్రమాలలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్పీ కే నరసింహ, ఆర్డీఓ శ్రీనివాసులు,ఆర్ %డ% బి ఈ ఈ సీతారామయ్య, పీ ఆర్ ఈ ఈ వెంకటయ్య, డి ఈ రమేష్, మత్స్యశాఖ అధికారి నాగులు నాయక్,తహసీల్దార్ కవిత, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి, మాజీ ఎంపీపీ పయిడిమర్రి రంగనాథ్, మాజీ జడ్పీటీసీలు బచ్చలకురి మట్టయ్య, పెండెం శ్రీనివాస్ గౌడ్, బచ్చలకురి కృష్ణ ప్రసాద్, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటామని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు.నీరు తగ్గిన వెంటనే 15-20 రోజుల్లో పునరుద్ధరణ కోసం అవసరమైన పరీక్షలు మొదలు పెడతామని వెల్లడించారు. ఇవాళ రాష్ట్ర సచివాలయంలో కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణ పనుల పురోగతిని అంచనా వేయడానికి కేంద్ర జల సంఘం (సిడబ్ల్యుసి)తో సమన్వయంపై మంత్రి ఉత్తమ్ ఇవాళ సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఉత్తమ్.. సీడబ్ల్యూసీ, సీడబ్ల్యూపీఆర్ఎస్ పర్యవేక్షణలో బ్యారేజీల పునరుద్ధరణ చేపడతామని, విజిలెన్స్, న్యాయకమిషన్ ఎన్డీఎస్ఏ రిపోర్టు ఆధారంగా చర్యలు ఉంటాయన్నారు.డిజైన్, క్వాలిటీ లోపాలపై నివేదికల ఆధారంగా ముందుకు వెళ్తామని చెప్పారు. పరీక్షలు పూర్తయ్యాక సీడబ్ల్యూసీ ఆమోదంతో పనులు మొదలు పెడతామన్నారు. బ్యారేజీల మరమ్మతు ఖర్చు కాంట్రాక్టర్లదేనని ఈ సందర్భంగా ఉత్తమ్ స్పష్టం చేశారు. ప్రతి ఇరిగేషన్ ప్రాజెక్టులో ప్రజల డబ్బు ఉందని ప్రతి ప్రాజెక్టులో పారదర్శకత సాంకేతిక సమగ్రతకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. రాజకీయ, ఇంజినీరింగ్ స్థాయిలో జరిగిన తప్పిదాల వల్లే కాళేశ్వరంలో నష్టం జరిగిదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో పాటు సమ్మక్క సారక్క ప్రాజెక్ట్, సీతమ్మసాగర్, సీతారామసాగర్, మోదికుంట వాగు, చనక-కొరట, చిన్న కాళేశ్వరం వంటి పలు ప్రాజెక్టుల పురోగతిని కూడా ఈ సందర్భంగా మంత్రి సమీక్షించారు. %జఔజ% టెక్నికల్ అడ్వైజరీ కమిటీ ఆమోదాలు త్వరితగతిన పొందాలని, ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వంతో %చీూజ% పై సమన్వయం చేయాలని అధికారులను ఆదేశించారు.

# నిశ్శబ్దంగా సేవ చేసే వీళ్లే నిజమైన దేశభక్తులు

అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఫారెస్ట్ ల్యాండ్స్ ఆక్రమించిన వారి వివరాలను ప్రభుత్వ వెబ్‌సైట్ లో వెల్లడించాలని అన్నారు. ఎవరి ఆక్రమణలో ఎంత భూమి ఉంది.. వారిపై నమోదైన కేసుల వివరాలు కూడా ప్రజలకు తెలియాలన్నారు.అటవీ ఆస్తులు కబ్జా చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. పెద్దిరెడ్డి కుటుంబానికి అడవుల్లో వారసత్వ భూములెలా వచ్చాయని ప్రశ్నించారు. మంగళంపేట ఫారెస్ట్ ల్యాండ్స్ ఆక్రమణపై విజిలెన్స్ రిపోర్టులను ప్రాతిపదికగా తీసుకుని ముందుకు వెళ్లాలని అధికారులకు సూచించారు. రాజకీయాలకు అతీతంగా భావితరాలకు ప్రకృతి సంపదను అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని పవన్ కళ్యాణ్ అన్నారు.దేశ భద్రత కేవలం కేంద్ర ప్రభుత్వానికో, దిల్లీలోని కొందరికో పరిమితమైన అంశం కాదని, గ్రామ పంచాయతీ నుంచి రాజధాని వరకు ప్రతి ఒక్కరి సమష్టి బాధ్యత అని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఎలాంటి గుర్తింపు ఆశించకుండా దేశాన్ని రక్షించే నిఘా, భద్రతా దళాలే నిజమైన హీరోలని ఆయన కొనియాడారు. ఢిల్లీ పేలుడు ఘటన, ఫరీదాబాద్ లో పెద్ద మొత్తంలో పేలుడు పదార్థాల స్వాధీనం నేపథ్యంలో... దేశ భద్రత, అంతర్గత ముప్పులపై ఆయన తన సోషల్ మీడియా పోస్టులో కీలకమైన వ్యాఖ్యలు చేశారు."ముందుగా మన దేశ భద్రతా, గూఢచార సంస్థలలో పనిచేస్తున్న వారికి నా హృదయపూర్వక వందనాలు. వారే మన నిజమైన హీరోలు, మనకు తెలియని తెర వెనుక యోధులు. ఈ దేశభక్తులు ఎలాంటి గుర్తింపునూ ఆశించకుండా, రేయింబవళ్లు నిశ్శబ్దంగా దేశానికి సేవ చేస్తున్నారు. వారి మౌన కృషే ఊహకందని పెను ప్రమాదాలను నివారిస్తూ, మన దేశ భద్రతను, శాంతిని కాపాడుతోంది. సామాన్య పౌరులుగా మనం ఊహించడానికి కూడా భయపడే ఎన్నో విపత్తులను వారు మొగ్గలోనే తుంచేస్తున్నారు.కొన్ని రోజుల క్రితం ఎంత పెద్ద ప్రమాదం తప్పిందో ఒక్కసారి ఆలోచించండి. 2,900 కిలోల ఐఈడీల తయారీ ముడిసరుకు, దాచిపెట్టిన అసాల్ట్ రైఫిళ్లు, రైసిన్ అనే భయంకరమైన విష ప్రయోగం చేయాలన్న కుట్రలను మన ఏజెన్సీలు భగ్నం చేయకపోయి ఉంటే ఏం జరిగి ఉండేది? మన వీధుల్లోకి రాకముందే వారు నాశనం చేస్తున్న ఆ విలయానికి మనం వారికి సర్వదా రుణపడి ఉంటాం.ఉగ్రవాద మూలాలు దేశవ్యాప్తంగా వేగంగా విస్తరిస్తున్నాయి. అవి మన సమాజం నడిబొడ్డుకు చేరుకుంటున్నాయి. ఇది ఎక్కడో దూరంగా ఉన్న సమస్య కాదు. ఇటీవలే, విజయనగరంలో అరెస్టులతో మొదలైన ఐసిస్ భావజాలంతో ముడిపడిన ఒక భయంకరమైన ఉగ్రకుట్రను ఎన్ఐఏ, ఇతర ఏజెన్సీలు విజయవంతంగా ఛేదించాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలను లక్ష్యంగా చేసుకుని ఐఈడీ దాడులు చేయాలన్న వారి పన్నాగాన్ని అడ్డుకున్నారు. నేటి కఠోర వాస్తవం ఏమిటంటే, ఒకప్పుడు ప్రశాంతంగా ఉండే చిన్న పట్టణాలు, నిశ్శబ్ద పల్లెల నుంచే ఇప్పుడు భద్రతా ముప్పులు, ఉగ్రదాడులు పుట్టుకొస్తున్నాయి.జాతీయ భద్రత అనేది కేవలం కేంద్ర ప్రభుత్వానికి మాత్రమే సంబంధించిన పని కాదు, అది ఢిల్లీలోని కార్యాలయాలకే పరిమితమైన అంశం అంతకన్నా కాదు. ఈ బాధ్యత ప్రతి రాష్ట్ర ప్రభుత్వానిది, ప్రతి ప్రభుత్వ శాఖది, గ్రామ పంచాయతీ నుంచి రాజధాని వరకు ప్రతి స్థానిక సంస్థది. ప్రతి ఒక్కరికీ ఇందులో తిరుగులేని, ఉమ్మడి బాధ్యత ఉంది. ప్రాంతీయ రాజకీయ పార్టీలు జాతీయ భద్రతను కేవలం జాతీయ పార్టీల అంశంగా భావించి పక్కన పెట్టడానికి వీల్లేదు. అది ప్రాంతంతో సంబంధం లేకుండా, భారతదేశంలోని ప్రతి రాజకీయ పార్టీ అజెండాలో అత్యంత ప్రాధాన్య అంశం కావాలి. దేశ భద్రతకు మించి ఏ రాజకీయమూ ఉండకూడదు.మన వీధుల్లో, మన పరిసరాల్లో రాడికలైజేషన్ చాపకింద నీరులా విస్తరిస్తోంది. కానీ, మనం చూసీచూడనట్లుగా కళ్లు మూసుకుంటున్నాం. ఈ పెను ముప్పును ఎదుర్కోవాలంటే ప్రతి సంస్థ ఒక రక్షణ దుర్గంలా మారాలి. ప్రతి కాలనీ, ప్రతి పాఠశాల, ప్రతి కళాశాల, ప్రతి విశ్వవిద్యాలయం, ప్రతి కార్యాలయం, ప్రతి వృత్తిపరమైన సంస్థ, ప్రతి మతపరమైన సంస్థ, దేశంలోని ప్రతి పోలీస్ స్టేషన్ అప్రమత్తంగా ఉండాలి. నిరంతర నిఘా అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత కాదు, అది ప్రతి భారత పౌరుడి ప్రాథమిక, ప్రథమ కర్తవ్యం. మనం ఏమరపాటుగా ఉంటే, చెల్లించాల్సిన మూల్యం చాలా ఎక్కువగా ఉంటుంది.భారతదేశం కేవలం అత్యధిక జనాభా ఉన్న దేశం మాత్రమే కాదు, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం. ఈ రోజు మనం ఒక కీలకమైన దశలో ఉన్నాం. బయటి శత్రువులతో మన వీర సైనికులు పోరాడగలరు, సరిహద్దులను కాపాడగలరు. కానీ, దేశాన్ని అంతర్గతంగా విచ్ఛిన్నం చేయడానికి నిరంతరం పనిచేస్తున్న శక్తుల నుంచి మనల్ని ఎవరు కాపాడాలి?బూటకపు లౌకికవాదం, బుజ్జగింపు రాజకీయాలు, జాతీయ సార్వభౌమత్వం కంటే భాషా, ప్రాంతీయ అహంకారాలను రెచ్చగొట్టడం వంటివి కేవలం రాజకీయ ఎత్తుగడలు కావు. అవి మన ప్రజాస్వామ్య పునాదులను బలహీనపరిచేందుకు పన్నిన లోతైన కుట్రలు.పౌరులు, ముఖ్యంగా యువత, కేవలం ప్రేక్షకులుగా మిగిలిపోవద్దు. మన శక్తులను, సమయాన్ని చిల్లర సమస్యలు, కృత్రిమంగా సృష్టించే ఆవేశాలతో వృథా చేసుకోవద్దు. మనం మతం, కులం, భాష, ప్రాంతీయ రాజకీయాల చుట్టూ కొట్టుకుంటుంటే, బయటి శక్తులు మన భారతీయ నాగరికతను, మన ఆత్మను నాశనం చేయడానికి ప్రయత్నిస్తున్నాయి. ఈ గందరగోళాన్ని దాటి చూడండి, బాధ్యతగా మెలగండి.భారతదేశాన్ని కాపాడాల్సిన, బలోపేతం చేయాల్సిన అంతిమ బాధ్యత ప్రతి ఒక్క పౌరుడిపై ఉంది. ఒక్క సత్యాన్ని గుర్తుంచుకోండి - మొదట మనమందరం భారతీయులం, మన కర్తవ్యం ఎల్లప్పుడూ దేశం కోసమే... అంతే!" అంటూ పవన్ తన పోస్టులో స్పష్టం చేశారు.

# మీరు ఆరోపణలు చేసి తర్వాత వెనక్కి తగ్గడంలో నిపుణులు.

రాజకీయ వర్గాల్లో పెద్ద చర్చకు దారితీశాయి. జనసేన పార్టీ 'బిగ్ ఎక్స్‌పోజ్'గా ప్రచారం చేసిన ఈ విషయం ఇప్పుడు కొత్త మలుపు తిరిగింది.పవన్ కళ్యాణ్ ఇటీవల తిరుపతి పర్యటన సందర్భంగా.. మంగళంపేట అటవీ ప్రాంతంలోని అక్రమ ఆక్రమణలపై స్వయంగా పరిశీలన చేశారు. ఆయన ఏరియల్ వ్యూ వీడియోలు, మ్యాపింగ్‌లు, ఉపగ్రహ చిత్రాలతో కూడిన ఆధారాలను విడుదల చేశారు. ఈస్ట్ ఘాట్స్ పరిధిలోని రక్షిత అటవీ భూముల్లో సుమారు 76.74 ఎకరాల భూకబ్జా జరిగినట్లు అందులో పేర్కొన్నారు. ఈ భూములు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబానికి సంబంధించినవని పవన్ కళ్యాణ్ తన 'ఎక్స్' ఖాతా పోస్టులో తెలిపారు. ఈ ఘటనపై పవన్ కళ్యాణ్ సమగ్ర నివేదికను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు సమర్పించారు. రక్షిత అటవీ ప్రాంతంలో అక్రమ నిర్మాణాలు జరగడం చట్టవిరుద్ధమని పేర్కొంటూ దానిపై దర్యాప్తు అవసరమని సూచించారు.అయితే ఈ విషయమై ఆరోపణలు ఎదురుకుంటున్న ఎంపీ మిథున్ రెడ్డి కౌంటర్ అటాక్ ఇచ్చారు. తాజాగా ఆయన పలు విషయాలలో పవన్ కళ్యాణ్ ను పేర్కొంటూ 'ఎక్స్' లో పోస్ట్ చేశారు. పవన్ కళ్యాణ్ ఆరోపణలపై ఆయన తీవ్రంగా స్పందించారు. మిథున్ రెడ్డి ఈ పోస్టులో పవన్ కళ్యాణ్‌ను నేరుగా సవాల్ విసిరారు. ఆయన చేసిన పోస్ట్ లో.. పవన్ కళ్యాణ్ ను పేర్కొంటూ.. మీరు ఆరోపణలు చేసి తర్వాత వెనక్కి తగ్గడంలో నిపుణులు. ఇదే పని మీరు ఎర్రచందనం విషయంలో కూడా చేశారు. ఇప్పుడు మీరు హెలికాప్టర్ నుంచి చూపించిన భూమి మా చట్టబద్ధమైన సొత్తు. మేము ఆ భూమిని 2000 సంవత్సరంలో చట్టబద్ధంగా కొనుగోలు చేశాం అని మిథున్ రెడ్డి తెలిపారు. అలాగే, మీరు చేసిన ఆరోపణలు నిరూపించండి. ఆధారాలు ఉంటే బయటపెట్టండి. లేకపోతే ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేయవద్దని ఆయన హెచ్చరించారు.

# అమీర్‌పేట కోచింగ్ సెంటర్లు 3 నెలల శిక్షణతోనే అవకాశాలు కల్పిస్తున్నాయి

లక్ష్యం దేశాన్ని 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమేనని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఈ బృహత్తర లక్ష్యాన్ని వేగంగా చేరుకోవాలంటే ఉన్నత విద్యారంగంలో సమూలమైన సంస్కరణలు తీసుకురావడం అత్యవసరమని ఆయన స్పష్టం చేశారు. అమరావతిలో సీఐఐ సదరన్ రీజియన్, విట్-ఏపీ సంయుక్తంగా నిర్వహించిన 'హయ్యర్ ఎడ్యుకేషన్ కాంక్లేవ్ %-% 2025'కు లోకేశ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.'భారతదేశాన్ని 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చేందుకు ఉన్నత విద్యను పునఃరూపకల్పన చేయడం' అనే థీమ్‌తో ఈ సదస్సును ఏర్పాటు చేశారని, అయితే తాను ఈ అంశంతో పూర్తిగా ఏకీభవించడం లేదని లోకేశ్ అన్నారు. "5 ట్రిలియన్ డాలర్ల లక్ష్యం మనకు అత్యంత సమీపంలో ఉంది. దానిని మనం సులభంగానే చేరుకుంటాం. కానీ, అసలు ప్రశ్న 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎలా ఎదగాలన్నదే. మానవ వనరులు, మేధోసంపద లేకుండా ఇంతటి ఆర్థికవృద్ధి అసాధ్యం. ఈ మహోన్నత లక్ష్య సాధనలో మన ఉన్నత విద్యారంగమే వ్యూహాత్మక మూలస్తంభంలా పనిచేయాలి" అని ఆయన దిశానిర్దేశం చేశారు.

నైపుణ్యాల కొరత అతిపెద్ద సవాలు

ప్రస్తుతం మన దేశం ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాలు నైపుణ్యాల కొరత అని లోకేశ్ అన్నారు. ఆర్థిక సర్వే 2023-24 ప్రకారం మన గ్రాడ్యుయేట్లలో కేవలం 51 శాతం మాత్రమే ఉద్యోగాలకు అర్హులుగా ఉన్నారని, ఇది మన యువత మేధస్సు లోపం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. "మనం బోధించే అంశాలకు, పరిశ్రమల అవసరాలకు మధ్య ఉన్న అసమతుల్యతే దీనికి ప్రధాన కారణం. మన విద్యాసంస్థల్లో 3-4 ఏళ్ల కోర్సులు పూర్తి చేసినా యువతకు ఉద్యోగాలు రావడం లేదు. కానీ, హైదరాబాద్ అమీర్‌పేటలోని కోచింగ్ సెంటర్లు కేవలం 3-4 నెలల శిక్షణతోనే వారికి అవకాశాలు కల్పిస్తున్నాయి. ఈ అంతరాన్ని పూడ్చడానికే ఉన్నత విద్యలో ప్రాథమిక మార్పులు రావాలి. డిగ్రీలతో పాటు క్రియాశీల నైపుణ్యాలపై దృష్టి సారించాలి" అని లోకేశ్ పిలుపునిచ్చారు.భారత జనాభాలో 54 శాతం మంది 25 ఏళ్లలోపు వారేనని, ఇది మనకు డెమోగ్రాఫిక్ డివిడెండ్ అని ఆయన గుర్తుచేశారు. అయితే, దక్షిణ కొరియాలో 96 శాతం, జపాన్‌లో 80 శాతం, జర్మనీలో 75 శాతం మందికి నైపుణ్య శిక్షణ ఉండగా, మన దేశంలో అది కేవలం 34.7 శాతం మాత్రమేనని ఆవేదన వ్యక్తం చేశారు. యువతను పరిశ్రమలకు అవసరమైన ప్రతిభావంతులుగా తీర్చిదిద్దినప్పుడే వారు దేశానికి నిజమైన ఆస్తిగా మారతారని అన్నారు.ఆంధ్రప్రదేశ్‌లో నైపుణ్యాల అంతరాన్ని (స్కిల్ గ్యాప్) భర్తీ చేసేందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో తమ ప్రభుత్వం 'స్కిల్ సెన్సస్' కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని లోకేశ్ వెల్లడించారు. "16 నెలల క్రితం ఏర్పడిన మా ప్రభుత్వం ఈ వినూత్న కార్యక్రమాన్ని నా సొంత నియోజకవర్గం మంగళగిరి నుంచే ప్రారంభించింది. దీని ద్వారా రాష్ట్రంలోని ప్రతి పౌరుడి నైపుణ్యాలను అంచనా వేసి, లోటుపాట్లను గుర్తిస్తాం. వారికి అవసరమైన శిక్షణ ఇచ్చి పరిశ్రమలకు సిద్ధం చేయడమే దీని లక్ష్యం. దీనికి అనుబంధంగా 'నైపుణ్యం పోర్టల్' అనే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ను కూడా త్వరలో ప్రారంభిస్తాం" అని తెలిపారు.ప్రధాని మోదీ 'వికసిత్ భారత్' లక్ష్యానికి అనుగుణంగా, తాము 'విజన్-2047: స్వర్ణ ఆంధ్ర' డాక్యుమెంట్‌తో ముందుకు సాగుతున్నామని లోకేశ్ ప్రకటించారు. "2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడం మా లక్ష్యం. 2029 నాటికి ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షించడమే మా ధ్యేయం. ఇప్పటికే గత 17 నెలల్లో 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులు సాధించాం.

# జాగృతి సంస్థతో పెట్టుకున్న వాళ్లు ఇబ్బందులు ఎదుర్కోక తప్పదు

జిల్లా కేంద్రంలో ఉన్న తన ఫ్లెక్సీని చించివేయడం సరికాదని ఆమె అన్నారు. జిల్లాలో ప్రతిపక్షం లేకపోవడంతో అధికార పార్టీ నాయకులు, ప్రభుత్వ అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్‌తో పాటు ప్రతిపక్ష పార్టీ నాయకులు జాగృతిని విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని ఆమె అన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాల పాలనలో రాష్ట్రంలోని సమస్యలు ఎక్కడివక్కడే ఉన్నాయని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్రంగా విమర్శించారు. రెండు ప్రభుత్వాల హయాంలోనూ ప్రజల కష్టాలు తీరలేదని, ఇదేనా బంగారు తెలంగాణ అని ఆమె ప్రశ్నించారు. బుధవారం నల్గొండలో పర్యటించిన ఆమె, జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించి అనంతరం మీడియాతో మాట్లాడారు.నల్గొండ జిల్లాకు గత 12 ఏళ్లుగా కృష్ణా జలాలు పూర్తి స్థాయిలో అందాయో లేదో ఆలోచించుకోవాలని కవిత అన్నారు. సుంకిశాల రిటైనింగ్ వాల్ కూలిపోతే కాంట్రాక్టర్‌ను ఒక్క మాట కూడా అనలేని దుస్థితి నెలకొందని విమర్శించారు. ప్రాజెక్టుల వద్దకు తాము వెళ్తే నిర్వాసితులు కన్నీళ్లు పెట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నల్గొండ ప్రభుత్వ ఆస్పత్రిలోని మెటర్నిటీ వార్డులో కనీస వసతులు లేవని, ఐసీయూలో ఒకే బెడ్‌పై ఇద్దరు రోగులను ఉంచి చికిత్స అందిస్తున్నారని తెలిపారు. గర్భిణులకు ప్రసవ సమయంలో ఇచ్చే ఎపిడ్యూరల్ మందు కూడా అందుబాటులో లేకపోవడం బాధాకరమని అన్నారు.ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులు ఎప్పటికి పూర్తవుతాయో చెప్పాలని ప్రభుత్వాన్ని నిలదీశారు. భూదాన్ భూములను ఎందుకు వెనక్కి తీసుకోలేదని ప్రశ్నించారు. నాగార్జున సాగర్ కుడి కాలువ ఏపీ చేతుల్లో ఉంటే, ఎడమ కాలువను కేంద్రం చేతుల్లో పెట్టారని ఆరోపించారు. రాష్ట్రంలో సామాజిక తెలంగాణ రావాల్సి ఉందని, దానికోసం జాగృతి నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. రైతులు పండించిన పత్తిలో 20 శాతం తేమ ఉన్నప్పటికీ ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, నిబంధనలు సడలించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.అంతకుముందు, కవిత పర్యటనను పురస్కరించుకుని జాగృతి నాయకులు నల్గొండ పట్టణంలో పెద్ద ఎత్తున ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లు ఏర్పాటు చేశారు. అయితే, మున్సిపల్ అధికారులు వాటిని రాత్రికి రాత్రే తొలగించడంపై కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "నాకు, మంత్రి కోమటిరెడ్డికి ఎలాంటి పంచాయతీ లేదు. అయినా నా ఫ్లెక్సీలు ఎందుకు తొలగించారు?" అని ఆమె మండిపడ్డారు. ఈ ఘటనకు సంబంధించి అరెస్ట్ చేసిన జాగృతి నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తాను ప్రజా సమస్యలపై పోరాడేందుకే నల్గొండ వచ్చానని, రాజకీయాలు చేసేటప్పుడు బలమైన అభ్యర్థులనే బరిలో దింపుతామని అన్నారు. "జాగృతి నాయకులతో పెట్టుకున్న వాళ్లు ఎవరూ బాగుపడలేదు" అని కవిత వ్యాఖ్యానించారు.

## మృతుల కుటుంబానికి బియ్యం అందజేసిన బీర్ల ఫౌండేషన్....




**ఆలేరు నవంబర్ 13. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని శారాజీపేట గ్రామానికి చెందిన చిటకోరు యాదగిరి, ఆకుల యాదగిరిలు ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సతీమణి, బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత గురువారం నాడు కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా మృతుల కుటుంబాలకు వెళ్లి పరామర్శించారు. అనంతరం మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబాలకు బియ్యాన్ని అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కంతి నాగరాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిలుకు కిష్టయ్య, మాజీ అధ్యక్షులు కంతి మధు, సీనియర్ నాయకులు రచ్చ ఆంజనేయులు, ఉపాధ్యక్షుడు పెండ్యాల నాగరాజు, కోశాధికారి దూడల అనీల్, నాయకులు నారి మల్లయ్య, కామెడీ మల్లయ్య, శ్రీశైలం, మల్లయ్య, చంద్రయ్య, దశరథ, సంతోష్, ఉదయ్, సంపత్, ముద్దుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు....

## నవంబర్ 16న కొత్తగూడెంలో మెగా జాబ్ మేళా






**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** కొత్తగూడెం నియోజికవర్గ శాసనసభసభ్యులు కూనంనేని సాంబశివరావు సారధ్యంలో....సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ వారి సౌజన్యంతో నవంబర్ 16న కొత్తగూడెం పట్టణంలోని కొత్తగూడెం క్లబ్ నందు మెగా జాబ్ మేళా 65కు పైగా ప్రముఖ కంపెనీలతో నిరుద్యోగుల కోసం మెగా జాబ్ మేళా నిరుద్యోగ యువతి యువకులంతా ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి.తక్షణమే కింద ఉన్న మీ పేరు నమోదు చేసి రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోండి.

## బీసీలకు 42%రిజర్వేషన్ల కల్పించాలని ఒకరోజు "ధర్మ పోరాట దీక్షకు" మద్దతు ఇచ్చిన...

– మున్నూరు కాపు సంఘం



**మణుగూరు, నవంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ పిలుపుమేరకు మణుగూరు మండల కేంద్రం అంబేద్కర్ సెంటర్ లో ఒక్కరోజు బీసీలకు 42% రిజర్వేషన్లను కల్పించాలని "ధర్మ పోరాట దీక్ష"కు తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘ పిలుపుమేరకు దీక్షకు పూర్తి మద్దతు తెలపడం జరిగింది.ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘ నాయకులు వలసాల వెంకట రామారావు,గాండ్ల సురేష్ లు మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో బీసీ జనాభా సుమారు 60% శాతం ఉన్నందున వారికి 42% శాతం రిజర్వేషన్లు విద్యా,ఉద్యోగ, ఉపాధి మరియు స్థానిక సంస్థల్లో కల్పించడం న్యాయబద్ధమైనది. కావున కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు ఉభయ సభల్లో బీసీ రిజర్వేషన్లపై చట్టం చేసి దానిని రాజ్యాంగంలోని 9వషెడ్యూల్ లో పొంద పరచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోట్ల ముత్తయ్య, భువననగిరి శివ సైదులు,మిరియాల భాస్కర్, తోట రమేష్,మీసాల దుర్గారావు, బాసెట్టి కవిత తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణపల్లి గ్రామంలో అంగన్ వాడి భావన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మదన్మోహన్..!



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ తాడ్వాయి మండలం బ్రహ్మణపల్లి గ్రామంలో రూ.12 లక్షల వ్యయంతో నిర్మించబడనున్న అంగన్‌వాడీ భవనానికి గురువారం శంకుస్థాపన చేశారు.

**ఈ సందర్భంగా గ్రామ ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ:** "గత ప్రభుత్వ కాలంలో బ్రహ్మణపల్లి గ్రామానికి ఒక్క డబుల్ బెడ్‌రూమ్ ఇల్లుకూడా మంజూరు కాలేదనీ ,అయితే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, కేవలం ఈ గ్రామానికే 31 ఇళ్లను ఆమోదించగా, అందులో 21 ఇళ్ల నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి అని అన్నారు.. ఇందిరమ్మ ఇంటి నిర్మాణ బిల్లు కుడా వెంట వెంటనే లభిధారుల బ్యాంక్ ఖాతాలో జమ అవుతున్నాయి అని గుర్తుచేశారు. ప్రభుత్వంతో మాట్లాడి నియోజకవర్గాన్ని మరిన్ని ఇందిరమ్మ ఇండ్లు తీసుకుని రావడానికి కృషి చేస్తున్నాను అని తెలిపారు. లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లు కట్టుకోవడానికి ముందుకు రావాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు."ప్రతి పేద కుటుంబం సొంత ఇల్లు కలిగి ఉండేలా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం కృషి చేస్తోంది. అంగన్‌వాడీ భవనం, గ్రామ పంచాయితీ భావన నిర్మాణాలు, సీసీ రోడ్లు, హెల్త్ సబ్ సెంటర్లు, ఇండిరమ్మ ఇళ్ల నిర్మాణం వంటి అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి గ్రామంలో ముందుకు సాగుతున్నాయి" అని ఎమ్మెల్యే మదన్ మోహన్ తెలిపారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను రైతులు సహకార సంస్థలు చేసుకోవాలి..!




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి పట్టణంలోని అమృత గ్రాండ్ హోటల్‌లో రైతు ఉత్పత్తిదారుల సంస్థల (ఎఫ్ పి ఓ ఎస్) వ్యాపార వైవిధ్యీకరణ (బిజినెస్ బిజినెస్ దివర్సి ఫిక్షన్) మరియు సామర్థ్య నిర్మాణ (కెపాసిటీ బిల్డింగ్) శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఇన్స్టిట్యూట్ ఆఫ్ కోఆపరేటివ్ మేనేజ్‌మెంట్ (ఐసిఎం) నేషనల్ కోఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్సిడిఎస్) సంయుక్తంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతు ఉత్పత్తిదారుల సంస్థలు , కామన్ సర్వీస్ సెంటర్లు (సి ఎస్ సి ఎస్) వంటి కేంద్ర ప్రభుత్వ పథకాలను రైతులు ,సహకార సంస్థలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా, కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత షేర్ క్యాపిటల్ (ఫ్రీ షేర్ క్యాపిటల్) , మేనేజ్‌మెంట్ ఖర్చుల నిధులను (మేనేజ్మెంట్ క్యాస్ట్ కంట్రిబ్యూషన్ ) సమర్థంగా వినియోగించుకుని ఏ పి ఓల అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఐ సి ఎం డైరెక్టర్ గణేశన్ , ఎన్సిడిసి రీజినల్ డైరెక్టర్ సర్దూల్ , కామారెడ్డి జిల్లా సహకార అధికారి, అలాగే ఐసిఎం ఎన్సీడీసీ అధికారులు, ఎంపిక చేయబడిన పిఎసిఎస్ సంస్థల అధ్యక్షులు, డైరెక్టర్లు ఎఫ్ పి ఓ ప్రతినిధులు పాల్గొన్నారు.

## కెసిపిఎం సోలార్ ఆఫీస్ ప్రారంభించిన ఎరిక్షన్ బాబు



**యర్రగొండపాలెం నవంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం మండలం లోని త్రిపురాంతకం రోడ్డులో ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం ద్వారా యువతను ప్రోత్సహిస్తూ కే సి పి ఎం సోలార్ సిస్టమ్స్ ఆఫీస్ ను ఘనంగా ప్రారంభించిన యర్రగొండపాలెం టిడిపి ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు సూర్య ఘర్ యోజన పథకం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ పట్టణ ప్రాంతంలో ప్రజలకు సబ్సిడీ అందిస్తుంది అని,సౌర శక్తి ద్వారా ఇంటికి అవసరమైన విద్యుత్‌ను ఉత్పత్తి చేసుకోవచ్చు. దీంతో నెలవారీ బిల్లులు చాలా తగ్గుతాయని,ఒకసారి ఇన్‌స్టాల్ చేసిన తర్వాత 20%-%25 సంవత్సరాల పాటు సౌర ప్యానెల్స్ పనిచేస్తాయి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం మండల కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విధులకు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

**జి.మాడుగుల నవంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** విధులకు గైర్హాజరు అయిన అయిదు మందిపై షోకాజ్ నోటీసులు జారీ చేశారు. అలాగే ఒక రోజు జీతం సైతం నిలిపివేశారు అల్లూరి సీతారామరాజు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డి కృష్ణ మూర్తి నాయక్. బుధవారం అల్లూరి సీతారామరాజు జిల్లా జి.మాడుగుల మండలం పరిధి జి.మాడుగుల, గెమ్మెలి ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలలో అకస్మికంగా ఆయన తనిఖీ చేసారు. జి.మాడుగుల ప్రాధమిక ఆరోగ్య కేంద్రన్నీ సందర్శించి అటెండెన్స్,మూమెంట్ రిజిస్టర్ ను పరిశీలించారు. ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరైన ఇద్దరు వైద్యాదికారులకు, ఆరోగ్య విస్తరణ అధికారికి, ఎల్.డి.సి మరియు ఆరోగ్య పర్యావేక్షకురాలుకు షోకాజ్ నోటిసు జారిచేస్తూ ఒక రోజు జీతం నిలుపుదల చేసినట్టు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి తెలియజేసారు. జి.మాడుగుల ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యం కొరకు వచ్చిన రోగులకు సిబ్బంది అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు . పి.హెచ్.సి కి వచ్చిన రోగులను మాట్లాడుతూ గ్రామాలలో క్షేత్ర స్థాయి సిబ్బంది సందర్శనలు, అందిస్తున్న వైద్య సేవల గూర్చి రోగులకు అడిగి తెలుసుకున్నారు. పి.హెచ్.సి పరిధిలోని కాన్పునకు సిద్దంగా ఉన్న గర్భిణి స్త్రీలను వారం రోజులముందుగా జి.మాడుగుల లో ఉన్న బర్త్ వెయిటింగ్ హోమ్ నకు తరలించి సుఖప్రసవాలు జరుగునట్టు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. పి.హెచ్.సి లో ఉన్న అన్ని వార్డులను మరియు ప్రసూతి గదిని క్షుణ్ణంగా పరిశీలించారు. పి.హెచ్.సిలో సుఖ ప్రసవం జరిగిన గర్భిణి స్త్రీతో మాట్లాడారు కాన్పు జరిగినా కేస్ షీట్ వ్రాయకపోవడంపై స్టాఫ్ నర్స్ కు మందలించారు.తల్లిపాల ప్రాముఖ్యత గూర్చి, వ్యాధి నిరోధక టీకాల గూర్చి, పౌష్టికాహారం




గూర్చి ముమ్మరంగా అవగాహన కలిపించాలని అన్నారు. శీతాకాలంలో ఈ వ్యాధి తీవ్రంగా వ్యాప్తిచెందే అవకాసం ఉన్నదని, కావున అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాల లోపు చిన్నపిల్లల్లోను, వృద్ధులలో మరియు రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న వారిలో వ్యాధి వ్యాప్తిచెందే అవకాసం ఎక్కువగా ఉన్నందున గ్రామ స్థాయిలో అవగాహన కలిపించాలని ఆదేశించారు. తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ వాహనం రిపేరులో ఉన్నట్టు గుర్తించి అధికారుల దృష్టికి తీసుకురాకపోవడంపై అసహనం వ్యక్తం చేస్తూ వెంటనే రిపేరు చేయించి అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. పి.హెచ్.సిలో అనారోగ్యంతో చికిత్స కొరకు వచ్చిన స్కూల్ విద్యార్ధులతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇటివల కురిసిన వర్షాల కారణంగా జరిగిన వాతావరణ మార్పుల వలన జ్వరాలు, వ్యాధులు మరియు చర్మ సంబందిత వ్యాధులు ప్రభలే అవకాసం ఉన్నందున పి.హెచ్.సిల వైద్యాధికారులు మరియు వైద్య సిబ్బంది తక్షణమే పరిక్షలు నిర్వహించి చికిత్సలు అందించాలని ఆదేశించడం జరిగింది. అనంతరం గెమ్మెలి ప్రాధమిక ఆరోగ్య కేంద్రంను సందర్శించరు. వైద్యాధికారి సిబ్బంది అందుబాటులో ఉండటంతో సంతృప్తి వ్యక్తం చేసారు. పి.హెచ్.సి పరిధిలో ఉన్న వైద్య సిబ్బంది మరియు ఏ.యన్.ఏం లతో మాట్లాడారు గ్రామాలలో కాన్పునకు సిద్దంగా ఉన్న గర్భిణి లను వారం రోజులముందుగా బర్త్ వెయిటింగ్ హోమ్ లకు తరలించి సుఖ ప్రసవం చేయించాలని ఇండ్లలో కాన్పులు జరిగినట్లయితే సంబందిత క్షేత్ర స్థాయి సిబ్బంది మరియు పర్యవేక్షక సిబ్బందిపై చర్యలు తీసుకోవడం జరుగునని హెచ్చరించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహారించినను ఉన్నతాధికారుల అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు అయిననూ శాఖాపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో పి.హెచ్.సి ల వైద్య సిబ్బంది పాల్గున్నారు.

# దివికెగిన ఉద్యమ కెరటం మాకిరెడ్డి రాము నాయుడు

కార్యకర్త నుండి రాష్ట్రస్థాయి నాయకుడిగా ఎదిగిన నేత



**నవంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** సాధారణ వ్యవసాయ కుటుంబంలో జన్మించి తన అన్నయ్య స్వర్గీయ కామ్రేడ్ మాకిరెడ్డి రాజబాబును ఆదర్శంగా తీసుకొని ఉద్యమాలే ఊపిరిగా పనిచేస్తూ మనస్థాపంతో బలవన్మరణానికి పాల్పడిన భారత కమ్యూనిస్టు పార్టీ అనకాపల్లి జిల్లా కార్యదర్శి మాకిరెడ్డి రామానాయుడు. కుగ్రామం అయినా గొలుగొండ మండలం చోద్యం లో జన్మించి ప్రజా సమస్యలు పరిష్కారానికి ఉద్యమాలే సరైన పందా అని భావించి భారత కమ్యూనిస్టు పార్టీలో చేరి తన అన్నయ్య రాజబాబును స్ఫూర్తిగా తీసుకొని మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి నేతగా అనతి కాలంలోనే ఎదిగిన మహోజ్వల వ్యక్తి. సిపిఐ పార్టీ ఎమ్మెల్యేగా రెండుసార్లు పనిచేసిన కామ్రేడ్ స్వర్గీయ గొడ్డేటి దేవుడు ప్రధాన అనుచరుడుగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కరించడంలో ముందుండేవారు. అలాగే పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో గొలుగొండ మండల భారత కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శిగా రెండు పర్యాయాలు చేశారు. అంతకుముందు ప్రజానాట్యమండలి బృందంలో చురుకైన పాత్ర పోషించి తన పాటలతో నృత్యాలతో ఎంతగానో అలరించేవారు. అలాగే వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శిగా పనిచేసే ప్రస్తుతం అనకాపల్లి జిల్లా సిపిఐ పార్టీ కార్యదర్శి, ఉంటూ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా పనిచేస్తున్నారు. మృదు స్వభావం కలిగిన వ్యక్తి అందరితో కలుపుకోరుగా ఉంటూ పేద ప్రజానీకానికి వెన్నుదన్నుగా నిలిచిన మహోజ్వల ఉద్యమ నాయకుడు మాకిరెడ్డి రామనాయుడు. దేశంలోనూ రాష్ట్రంలోనూ ఈ ప్రాంతంలో కూడా కమ్యూనిస్టు పార్టీకి రోజురోజుకి ఆదరణ తగ్గుతున్న నమ్మిన సిద్ధాంతంతో పార్టీని అంటిపెట్టుకొని ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేస్తూ అందరిలో సుపరిచితుడుగా నిలిచారు. గత నెలలో నిర్వహించిన చింతపల్లి మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ గొడ్డేటి దేముడు 10వ వర్ధంతి కార్యక్రమంలో ఆయన ప్రసంగం ప్రతి ఒక్కరిని ఉద్యమ స్ఫూర్తిని రగిలించింది. ప్రతి ఒక్కరు సమస్యను పరిష్కరించే ఉద్యమ నాయకుడు ఇలా బలవన్మరణానికి పాల్పడతాడని ఎవరు ఊహించని ఘటన చోటు చేసుకుంది. దీంతో ఈ ప్రాంతంలో భారతీయ కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటని పలువురు భావిస్తున్నారు.

# పంటల నమోదు గడువు ముగిసింది

వ్యవసాయ అధికారి సంగమేశ్వర్ రెడ్డి




**త్రిపురాంతకం మండలం నవంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** త్రిపురాంతకం మండల వ్యవసాయ అధికారి బి.సంగమేశ్వర రెడ్డి అధ్యక్షతన పంట నమోదు ఈరోజు పంట నమోదుకు చివరి తేదీ అని మండల వ్యవసాయ అధికారి చివరి తేదీ అని తెలుపడం జరిగింది. ఇప్పటివరకు త్రిపురాంతకం మండలం లోని అన్ని గ్రామ సచివాలయాలలో పంటను మోదు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటివరకు 38600 ఎకరాలు డిజిటల్ క్రాప్ సర్వే చేయడం జరిగింది.13172 మంది రైతులకు నమోదు చేయడం జరిగింది. ఈ సంవత్సరం పంట వేసిన భూములతో పాటు పంట లేని వాటిని కూడా నమోదు చేయడం జరిగింది . ఈరోజు నుండి పంట నమోదు పూర్తి చేసుకుని రేపటినుండి ప్రతి ఒక్క గ్రామ సచివాలయ పరిధిలో ఉన్న రైతు సేవ కేంద్రంలో సోషల్ ఆడిట్ కోసం లిస్టులు ఉంచడం జరుగుతుంది. త్రిపురాంతకం మండలంలోని ప్రతి రైతు మీరు ఏ పంట వేశారు అనేది వివరాలు సరిగ్గా నమోదు అయ్యాయా లేదా మీ రైతు సేవ కేంద్రం కి వెళ్లి తనిఖీ చేసుకొని ఏమైనా తప్పులు ఉంటే మీ రైతు సేవ కేంద్రంలో వివరాలు ఇచ్చి మార్పు చేసుకోగలరు సోషల్ ఆడిట్ కోసం చివరి తేదీ ఈ నెల 17 తారీకు కావున ప్రతి రైతు మీ పంట నమోదయింది లేదా అనేది మీ దగ్గరలో ఉన్న రైతు సేవ కేంద్రంలోని గ్రామ వ్యవసాయ సహాయకులు కలిసి వివరాలు తనిఖీ చేసుకొని గ్రీవెన్స్ ఏమన్నా ఉంటే పెట్టుకోగలరని తెలిపారు ప్రతి రైతు తప్పకుండా మీ వివరాలు చెక్ చేసుకుని ఏవైనా తప్పులు ఉంటే సరి చేసుకోగలరని త్రిపురాంతగా మండల వ్యవసాయ అధికారి బి. సంగమేశ్వర రెడ్డి గారు తెలపడం జరిగింది.

## గ్రామోద్యోగ్ వికాస్ యోజనపై అవగాహన సదస్సు




**ఆలమూరు, నవంబర్ 13,(అఖండ భూమి న్యూస్):**చేతి వృత్తి ద్వారా మహిళలు ఉపాధి పొందుతూ ఆర్థిక అభివృద్ధి సాధించవచ్చునని ఏపీ కెవిఐసి డైరెక్టర్ డాక్టర్ ఎస్.గ్రీప్ అన్నారు. మండలంలోని జొన్నాడ ఫుడ్ ప్రాసెసింగ్ క్లస్టర్ చైర్మన్ ఏం.రాజబాబు అధ్యక్షతన గ్రామోద్యోగ్ వికాస్ యోజన పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులుగా కెవిఐసి అసిస్టెంట్ డైరెక్టర్ రహమ్ తుల్లా,జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ కేశవ వర్మ (యానియన్ బ్యాంకు అఫ్ ఇండియా), జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ఏపివి మాధవి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పరిశ్రమల ప్రోత్సాహం, అభివృద్ధి కొరకు గ్రామోద్యోగ్ వికాస్ యోజన పథకాన్ని అమలు చేస్తున్నారని, ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్ ద్వారా దేశవ్యాప్తంగా ఉమ్మడి సౌకర్యాలు, సాంకేతిక, ఆధునీకరణ, శిక్షణ మొదలైన వాటిని అందిస్తుందన్నారు. దీనిలో భాగంగా మహిళలకు శిక్షణ సాధనాలను అందించడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాన్ని అర్హులైన వ్యక్తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం కెవిఐసి నోడల్ అధికారి డి. సుబ్రమణ్యం, ఉప సర్పంచ్ ఎన్.నాగమోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయాలను సందర్శించిన ఎంపిడిఒ



**నాతవరం నవంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** నాతవరం మండలంలోని వైడీ.పేట, డీ.ఎర్రవరం, చెర్లోపాలెం సచివాలయాలను ఎంపీడీఓ ఎంఎస్.శ్రీనివాస్ గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా సిబ్బంది హాజరు పట్టిక, మూమెంట్ రిజిస్టర్లను పరిశీలించారు. ప్రతీ ఒక్కరు బాధ్యతాయుతంగా పని చేయాలని, గ్రామస్థులకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని చెప్పారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎం.లోవరాజు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏకే. అగ్రహారం గ్రామంలో స్వామిత్వ గ్రామసభ




**నాతవరం నవంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** నాతవరం గ్రామ పంచాయతీ ఏకే. అగ్రహారం గ్రామంలో గురువారం స్వామిత్వ గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ ఎంఎస్.శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ కంతాల్లో ఇళ్లు, స్థలాలు కలిగి ఉన్న అర్హులైన యాజమానులకు ప్రాపర్తీ కార్డులు జారీ చేసేందుకు స్వామిత్వ కార్యక్రమం ఉద్దేశ్యమన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, రెవెన్యూ, సర్వే శాఖలు సంయుక్తంగా సర్వే చేయడం జరుగుతుందన్నారు. ప్రజల అభ్యంతరాలను స్వీకరించి వాటిని పరిష్కరించి అర్హులైన వారికి ప్రాపర్తీ కార్డులు పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, గ్రామ సచివాలయం సర్వేయర్ విజయ్ జెడ్పీటీసీ కరక అప్పలనర్స, సర్పంచ్ గొలగాని రాణి, పిఎసిఎస్ అధ్యక్షులు అపిరెడ్డి మాణిక్యం, టీడీపీ నాయకులు శెట్టి లోవ, ఇటంశెట్టి సీతారా%శీ%మ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

ఏవో నాగం సుధా మాధురి




**నవంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారిణి నాగం సుధామాధురి పిలుపునిచ్చారు.గురువారం కిర్లంపూడి మండలం ముక్కోల్లు గ్రామంలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏవో నాగం సుధామాధురి మాట్లాడుతూ ప్రస్తుతం కోతలు అవుతున్నందున ధాన్యం కొనుగోలు కేంద్రాల గురించి రైతులకు వివరించారు.కిర్లంపూడి మండలంలో మొత్తం 18 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని,రైతులందరూ తమ ధాన్యాన్ని రైతు సేవా కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు.రైతులు తెచ్చిన ధాన్యానికి 17 తేమ శాతం ఉండేలా చూసుకోవాలని ఆమె సూచించారు.సాధారణ రకములు 75 కేజీలకు 1777 రూపాయలు, గ్రేడ్ ఏ రకమునకు 75 కేజీలకు 1792 ధర నిర్ణయించడం జరిగిందని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఆకుల సురేష్,గ్రామ వ్యవసాయ సహాయకులు దేవి,పలువురు రైతులు పాల్గొన్నారు.


# స్థానిక సంస్థల్లో వంద శాతం...విజయం సాధించాలి




టీడీపీ మండల కమిటీల ప్రమాణ స్వీకారం

టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు







**పుల్లల చెరువు నవంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** టీడీపీ మండల, గ్రామ, వార్డు, బూత్లవల్ కమిటీలు సమన్వయంతో పనిచేసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వందశాతం స్థానాల్లో పార్టీ మద్దతుదారులు విజయం సాధించేలా కృషి చేయాలని టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు అన్నారు.స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం నియోజకవర్గంలోని 4 మండలాల పార్టీ అధ్యక్షులు, గ్రామ, వార్డు, బూత్ లెవల్ కమిటీల సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.అనంతరం జరిగిన సమావేశంలో గూడూరి ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు తాము అండగా ఉంటున్నామని చెప్పారు. కొందరికి పదవులు వచ్చాయని, మరికొందరికి రానున్న రోజుల్లో వస్తాయన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు ముమ్మరంగా జరుగుతున్నాయన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని చెప్పారు.పార్టీ ఆదేశాలను గ్రామ స్థాయికి తీసుకెళ్లాలని, ప్రజల మధ్య టిడిపి పట్ల నమ్మకం పెంచేలా ప్రవర్తించడం, నిబద్ధతతో పనిచేయాలనీ, పార్టీ బలపరచడంలో చురుకైన పాత్ర పోషించాలని, ప్రజల సమస్యలను గుర్తించి నాయకత్వానికి తెలియజేయడం ద్వారా సమస్యలు పరిష్కారం అవుతాయని, కార్యకర్తలతో సమన్వయం పెంచుకోవడం ద్వారా పార్టీ గెలుపుకు తోడ్పడుతుందని, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం, టిడిపి వైఖరిని ప్రజల్లో చాటి చెప్పాలని.ప్రతి ఒక్కరు ప్రజలతో బలమైన బంధం ఏర్పరుచుకోవాలని అదే టిడిపి విజయానికి బాట అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ముందుగా యర్రగొండపాలెం, త్రిపురాంతకం, పుల్లలచెరువు, పెద్దదోర్నాల, పెద్దా రవీడు మండలాల టీడీపీ అధ్యక్షులుగా నియమితులైన చిట్యాల వెంగళరెడ్డి, మేకల వలరాజు, పోట్ల గోవిందు,షేక్ మహబూబ్ సాహెబ్, మెట్టు శ్రీనివాసరెడ్డిలు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ చేకూరి సుబ్బారావు,టిడిపి ఐటి వింగ్ అధ్యక్షుడు కందుల మల్లికార్జున రెడ్డి,రాష్ట్ర ఎస్టీ కార్పొరేషన్ డైరెక్టర్లు సేవ్యా నాయక్,చెవుల అంజయ్య, టీడీపీ నాయకులు బివి సుబ్బారెడ్డి,వేగినాటి శ్రీనివాస్,మస్తాన్ వలి,శనగ నారాయణ రెడ్డి,కాకర్ల కోటయ్య,మంత్రు నాయక్,కేసనపల్లి మల్లికార్జున,పాస్టర్ జీవయ్య,తెలుగు యువత వలి,టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈ నెల 18న దళిత, గిరిజన, మైనారిటీలపై దాడులను ఖండిస్తూ నిరసన




**యర్రగొండపాలెం నవంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** దళిత గిరిజన మైనారిటీలపై దాడులను ఖండిస్తూ ఈనెల 18న మార్కాపురంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు నిరసనను విజయవంతం చేయాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య పిలుపునిచ్చారు. గురువారం స్థానిక సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో సామాజిక న్యాయం, సమానత్వ సాధన, ఆత్మ గౌరవం కోసం పోరాడాలని అన్నారు. కేంద్రంలో నరేంద్రమోడీ అధికారంలోకి చేపట్టిన తదుపరి గత 11 ఏళ్ల కాలంలో దళిత, గిరిజన, మైనారిటీ వర్గాలపై దాడులు మితిమీరి పోతున్నాయన్నారు. దేశంలో మతోన్మాద పాలన సాగుతోందన్నారు. అణిచివేత, అంటరానితనం, కుల, మత వివక్షత, హింస పేట్రేగిపోతున్నాయన్నారు. ఆర్ఎస్ఎస్, సంఘపరివార్ కనుసన్నలలో భారత రాజ్యాంగ, లౌకిక, ప్రజాస్వామ్య వ్యతిరేక పాలన సాగిస్తున్నారన్నారు. రాజ్యాంగం కల్పించిన మానవ హక్కులు సామాజిక న్యాయం, సమానత్వం, సౌభ్రాతృత్వానికి పాతర వేస్తున్నారన్నారు. ఇటీవల భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్ సనాతనవాది దాడికి పాల్పడిన ఘటన ఒక మచ్చుతునక మాత్రమే అన్నారు. మోడీ పాలనలో ఎస్సి, ఎస్టి, మైనారిటీలకు రక్షణ ప్రశ్నార్థకమైందన్నారు. అణగారిన వర్గాల హక్కులు హరించబడుతున్నాయి. ప్రశ్నించే వారిపై మతోన్మాదులు దాడులకు, హత్యలకు తెగబడుతున్నారన్నారు. గిరిజనుల పొట్టకొట్టేలా, అడవిబిడ్డల హక్కులను హరించేలా అడవులను, సహజ వనరులను కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టేందుకు పాలకులు కుట్రలు, కుయుక్తులు పన్నుతున్నారు. ఈ విధానాలు సమాజానికి, దేశానికి అత్యంత ప్రమాదకరంగా పరిణమించాయన్నారు. ఈ సమావేశంలో సీపీఐ సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య, మండల కార్యదర్శి మన్నె సాంబశివరావు, ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు ఆవుల యోగయ్య తదితరులు పాల్గొన్నారు.

# సెలవులపై వెళ్లిన మాస్టర్

బాషా వాలంటీరే విద్యార్థులకు దిక్కు.

రెండేళ్లుగా టీచర్ ని నియమించని వైనం.

పాఠశాలవైపు కన్నెత్తి చూడని విద్యాశాఖ అధికారులు.






**అనంతగిరి, నవంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా,అనంతగిరి మండలం లుంగపర్తి పంచాయతీ పెద్దబిడ్డ స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో గల చీడివలస గ్రామంలో జి.పి.ఎస్ పాఠశాలలో సుమారు 38 మంది పిల్లలు ఉన్నప్పటికీ పాఠశాలకు రెండు సంవత్సరాల నుంచి టీచర్ లేకపోవడంతో పిల్లలు విద్యకు పూర్తిగా దూరమవుతున్నారని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు, గురువారం చిడిపాలెం పాఠశాలను గిరిజన విద్యార్థి సంఘం నాయకులు సందర్శించారు.అనంతరం విద్యార్థులను,పిల్లల తల్లిదండ్రులను కలిసి పాఠశాల వివరాలు,పిల్లలకు అందుతున్న విద్యా విధానం ఎలా ఉందోనని అడిగితెలుసుకున్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ..చిడిపాలెం పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు స్టడీలీవ్ లో వెళ్లినప్పటికీ వారి స్థానంలో వేరోక ఉపాధ్యాయుల్ని భర్తీ చేయాల్సి ఉన్నప్పటికీ మండల విద్యా శాఖ అదికారులు నిమ్మకునీరెత్తి నట్లు వ్యవహరిస్తున్నరని అన్నారు,కనీసం పాఠశాలకు మండల విద్యా శాఖ అధికారులు పర్యవేక్షణ కూడా చేయకపోవడం చాలా బాధాకరమని ఆయా పిల్లల తల్లిదండ్రులతో పాటు తీవ్రంగా ఖండిస్తుమన్నారు. ?ఈ సమస్య పై పాఠశాలను గిరిజన విద్యార్థి సంఘం నాయకులు సందర్శించగా గ్రామస్తులు వాళ్ళ గోడును వెళ్ళబుచ్చారు,

**తల్లీదండ్రుల మాటల్లోనే..**

మా పాఠశాలలో పనిచేస్తున్నటువంటి ఉపాధ్యాయుడు లేకపోవడంతో వేరొక ఉపాధ్యాయుడను రెండేళ్లుగా ఎందుకు నియమించలేదని ప్రశ్నించారు,మా గిరిజన విద్యార్థుల చదువు పట్ల అధికారులకు ఎందుకంత నిర్లక్ష్యం వహిస్తున్నారని వాపోయారు,వేరొక ఉపాధ్యాయుల్ని భర్తీ చేయకపోగా,కనీసం మండల స్థాయిలో ఉన్నటువంటి విద్యాశాఖ ఆధికారులు ఎందుకు పాఠశాలకు సందర్శించటం లేదని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా ప్రాథమిక స్థాయిలో ఉపాధ్యాయులు లేకపోవడంతోనే డ్రాపౌట్ కు ప్రధాన కారణమని దీనికి ఎవరు బాధ్యత వహిస్తారని అన్నారు,దీని వల్ల పిల్లలు చదువు మానేసి అనేక చెడు అలవాట్లకు,వ్యసనాలకు బానిస అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. ?మా పాఠశాలకు ప్రతిరోజు విధులకు హాజరయ్యే ఉపాధ్యాయుల్ని నియమించకపోతే జిల్లా కలెక్టర్,జిల్లా విద్యా శాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్తామని తెలియజేసారు.తక్షణమే సంబందించిన అధికారులు చీడిపాలెం జీ.పీ.ఎస్ పాఠశాలకు ఉపాధ్యాయుడిని నియమించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ? ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం నాయకులు బూడిదే మాధవరావు, బద్నాయిని చంటి, మణుగూరు బాబూజీ, గ్రామస్తులు పండన్న, ప్రేమ్ రాజ్,సురేష్ కుమార్, ధర్మారావు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జాజుల బంధ పాఠశాల ప్రారంభం

దింషా నృత్యం తో అధికారులకు స్వాగతం పలికిన ఆదివాసీలు

డీఈవో, అధికారులు, ప్రజా ప్రతినిధులకు ఘన సత్కారం





**కొయ్యూరు, అల్లూరి జిల్లా నవంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** మండలంలో మారుమూలల ఉన్న జాజుల బంధ గ్రామంలో కొత్త పాఠశాల ప్రారంభం కావడంతో ఆదివాసీలు దింసా నృత్యాలతో హోరెత్తించారు, చిన్నారులు చిందులేశారు. మండలంలోని మూలపేట పంచాయితీ జాజుల బంధ గ్రామంలో 30 ఆదివాసి కుటుంబాలు ఉన్నాయి. ఇక్కడ పాఠశాల భవనం లేకపోవడంతో 2023-24 లో గ్రామస్తులే స్వయంగా షెడ్ నిర్మించుకున్నారు. మాతృభూమి అనే స్వచ్ఛంద సంస్థ 1,35,000 రూపాయలతో విద్యా సామాగ్రిని సమకూర్చారు. ఆ సమస్త ప్రతినిధులు విద్యార్థులకు పుస్తకాలు కూడా పంపిణీ చేశారు. అన్నీ ఉన్న మాకు ఉపాధ్యాయుడు లేరంటూ కొన్నేళ్ళ తల్లిదండ్రులు ఆందోళన చేశారు. దీంతో మానవ హక్కుల కమిషన్ కూడా స్పందించింది. వెంటనే జాజుల బంధ గ్రామానికి పాఠశాల మంజూరు చేయాలని ఏపీ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీకి ఆదేశించింది. దీని ఫలితంగా గురువారం డీఈఓ బ్రహ్మాజీరావు, ఆల్టర్నేట్ స్కూల్ కోఆర్డినేటర్ కుర్మారావ్, ఎంఈఓ రాంబాబు, మూలపేట సర్పంచ్ రావుల వెంకటలక్ష్మి, మండల కోఆర్డినేటర్ కోటిలింగం పడాల్, పంచాయతీ కార్యదర్శి ఎస్ రవీంద్ర, తదితరులు ఈ పాఠశాలను ప్రారంభించారు. దీంతో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు దింసా ముత్యాలు చేసి పండగ చేసుకున్నారు. తమ గ్రామానికి పాఠశాల రావడంతో నూతన విద్యా కమిటీ చైర్మన్ మర్రి కామేశ్వరరావు, గ్రామ పెద్ద కొండ తంబాలి వెంకట్రావు, తదితరులు ఆనందం వ్యక్తం చేస్తూ మా గ్రామంలో పాఠశాల మంజూరు అయ్యి ప్రారంభం అవ్వడంతో అధికారులు అందరికీ వారు కృతజ్ఞతలు తెలిపారు.

# గోల్డెన్ నంది అవార్డు గ్రహీతకు ఘన సత్కారం






**తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం నవంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** నిడదవోలు మండల పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జె ఎ సి ప్రెసిడెంట్ ఓబద్య అధ్యక్షతన బైబిలు మిషన్ చర్చ్ లో మంగళవారం ఎఫ్రాయీము గ్లోబల్ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మెన్, ఇటీవల తెలంగాణా ప్రభుత్వం చే గోల్డెన్ నంది అవార్డు పొందిన బిషప్. డా. విలియమ్స్, ఆయన కుమారుడు డా. మనష్షే బాబు లకు పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు నిడదవోలు పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కి కృతజ్ఞతలు తెలిపారు. తమ వంతు సహాయం ఎల్లప్పుడూ ఉంటుందని, సహాయ, సహకారాలు అందిస్తామని తెలిపారు. నిస్సాయి స్థితిలో ఉన్న ఎవరికైనా వారి చారిటబుల్ ట్రస్ట్ నుంచి సహాయము అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నిడదవోలు పాష్టర్స్ వేల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బి.మనోహర్, సెక్రటరీ ఎం. మార్క్, ట్రెజరరీ కె.ఫిలిప్స్ , గౌరవ అధ్యక్షులు ఎం. కుమార్, ఆర్. మార్క్, ఓబద్య, జోసఫ్, ఆంధ్రప్రదేశ్ తూ. గో. జిల్లా ఇండస్ట్రియల్ ప్రెసిడెంట్ డా. జి. మధుబాబు, జి. రాహుల్ బాబు, ఏబీ అలెగ్జాండర్ పాస్టర్ సంతోష్, బంగార్రాజు,శ్యామ్ బాబు, పాస్టర్స్ హాజరయ్యారు.

# ఉమ్మిడి వెంకటరావుని మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్ఎస్ఎస్ ప్రముఖులు





**ఏలేశ్వరం, నవంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** ఆర్ఎస్ఎస్ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కాకినాడ జిల్లా భారతీయ జనతా పార్టీ పూర్వపు ఉపాధ్యక్షుడు ఉమ్మిడి వెంకట్రావుని సహప్రాంత ప్రచారక్ (ఆంధ్ర రాష్ట్ర) జనార్ధన్ మరియు గోదావరి విభాగ కుటుంబ ప్రభోదన్ సంయోజక్ రామచంద్రరావు,సందూరి కృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి పలు విషయాలు చర్చించారు.ఈ కార్యక్రమంలో వారు ఉమ్మిడి వెంకటరావు,బిజెపి నాయకులు పైల సుభాష్ చంద్రబోస్ తో కలిసి ఆర్ఎస్ఎస్ నూరవసంతాల విస్తరణ కార్యక్రమంలో భాగంగా కర్షక్ ,కార్మిక్,ధార్మిక్ విభాగాల్లో బలోపేతం చేయుటకు చర్చించారు.ఈ కార్యక్రమంలో మరో ముఖ్య అతిథిగా కాకినాడ జిల్లా భారతీయ జనతా పార్టీ పూర్వ అధ్యక్షులు చిలుకూరి రామ్ కుమార్ మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రచారక్ జనార్ధన్ రాబోయే కార్యక్రమాల గురించి మాట్లాడుతూ రంగ సందేశాన్ని అందించే కరపత్రాలు ఇంటి ఇంటికి అందించాలని,డిసెంబర్ నెలలో హిందూ సమ్మేళనాలు విస్తృత స్థానంలో జరగాలని జనార్ధన్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జగ్గంపేట కండ్ కర్యవాహ సుబ్రహ్మణ్యం వ్యవస్థ నాగేశ్వరరావు,భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు,వి హెచ్ పి కార్యకర్తలు,స్వయం సేవకులు,ఆర్ఎస్ఎస్ గోసేవ ప్రముఖులు గొల్లపూడి గణేష్,సేవకులు మజ్జి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# చింతాలమ్మ ఘాట్ రోడ్డు రోడ్డులో విరిగిపడిన కొండ చరియలు

రాకపోకలకు అంతరాయం.

ప్రయాణికులు అవస్థలు.







**కొయ్యూరు, అల్లూరి జిల్లా నవంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** ఇటీవల నిర్మాణం చేపట్టిన హైవే జాతీయ రహదారి నిర్మాణంలో కొండచరియలు విరిగిపడి ప్రయాణికులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో ఈ హైవై రోడ్డులో ఏర్పడిన అంతరాయం తో సుమారు 4, గంటలపాటు ట్రాఫిక్ కు ఇరుపక్కలా వెళ్ళే ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడినట్టు తెలిపారు. జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా ఇటీవల చింతాలమ్మ హైవై ఘాట్ రోడ్డు మలుపులు చుట్టూ ఉన్న ఎత్తైన కొండచరియలు డొలిచి నిర్మాణం చేపట్టిన సంగతి తెలిసిందే. అయితే ఈ ఘాట్ రోడ్డు హై వే రహదారిలో చేపట్టిన పనులను తీవాసి లతో కంచే వేసినప్పటికీ తిరిగి మళ్ళీ అదే చోట కొండచరియలు విరిగిపడటంతో మట్టిపెళ్ళలు రోడ్డు పైకి రావటంతో ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలిగించింది. దీంతో హైవే కాంట్రాక్టర్లు చొరవ తీసుకుని ఈ మట్టి పెళ్ళలను తొలగించారు. దాదాపు 3 గంటల పాటు ఇరువైపులా వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగటంతో ప్రయాణికులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

# రెజ్లింగ్ పోటీల్లో కొయ్యూరు గురుకుల కళాశాలకు బంగారు,రజిత పథకాల పంట.

ప్రిన్సిపాల్ లక్ష్మణుడు , సిబ్బంది అభినందనలు.

**కొయ్యూరు, అల్లూరి జిల్లా నవంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** ఏపిటిడబ్ల్యూ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజి నందు నిర్వహించిన రెజ్లింగ్ విభాగంలో (కుస్తీ) రాష్ట్ర స్థాయిలో విజయవాడ జడ్పిహెచ్ స్కూల్ లో నిర్వహించిన రెజ్లింగ్ (కుస్తీ) పోటీల్లో కొయ్యూరు ఏపిటిడబ్ల్యూ అర్. జూనియర్ కాలేజి కు బంగారు, రజిత పథకాల లభించినట్టు ప్రిన్సిపాల్ సి హెచ్ లక్ష్మణుడు తెలిపారు.ఈ మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గత నెల 28 న విజయవాడ లో జరిపిన రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీల్లో తమ కళాశాల నుంచి విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నట్లు తెలిపారు. వీటిలో రెజ్లింగ్ అండఆర్ -19 లో ,అండర్ -17, లలో జరిగిన పోటీల్లో కళాశాల నుంచి సి హెచ్ కార్తీక్, జి. దుర్గాప్రసాద్ లకు బంగారు, రజిత పథకాలు లభించినట్టు ప్రిన్సిపాల్ తెలియజేసారు. ఈ సందర్భంగా తమ కళాశాల నుంచి హాజరైన ఇద్దరు విద్యార్ధులకు బంగారు, రజిత పథకాలు పొందటం పట్ల కళాశాల తరుపు నుండీ ప్రిన్సిపాల్ సి హెచ్ లక్ష్మణుడు, వైస్ ప్రిన్సిపాల్ సి హెచ్. అచ్చన్న, పి డి ఉదయ్, మరియూ సిబ్బంది వారికి అభినందనలు తెలియజేశారు.

# బాధిత కుటుంబానికి తలపంటి బుజ్జి ఆర్థిక సహాయం




**శంఖవరం, నవంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** నిత్యం గ్రామ ప్రజల్లో ఉంటూ, నిరుపేదల కష్ట,సుఖాల్లో పాలుపంచుకుంటూ నేనున్నానని భరోసా కల్పించడంలో శంఖవరం మండలం జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు తలపంటి బుజ్జి ముందు వరుసలో ఉంటారు. తన స్వగ్రామం నెల్లిపూడి గ్రామానికి చెందిన పల్లేటి అర్జునుడు అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బుజ్జి గురువారం ఆ కుటుంబాన్ని పరామర్శించి, ఆ కుటుంబానికి 50 కేజీలు బియ్యం, తన వంతు ఆర్థిక సాయం అందించి దాతృత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా బుజ్జి మాట్లాడుతూ మనం ఆర్థికంగా ఎంత ఎత్తుకు ఎదిగినా కన్న తల్లిని, పుట్టిన ఊరుని మరువకూడదు మాటల ప్రేరణతో తన స్వగ్రామం నెల్లిపూడి లో తన వంతు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని తెలిపారు. నెల్లిపూడి గ్రామంలో నిరుపేదలకు బుజ్జి అందిస్తున్న సేవలు యువకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్. వీరబాబు, కొండయ్య, మద్దెల రాజు, బాబి, జక్కల రమణ, బండి నాగేశ్వరరావు, పాస్టర్ మోషే, తలపంటి వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన ముద్రగడ గిరిబాబు



**ప్రత్తిపాడు నవంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** ప్రత్తిపాడు మండలం ప్రత్తిపాడు, టి. రాయవరం, ఒమ్మంగి గ్రామాల్లో వైసీపీ కో ఆర్టినేటర్ ముద్రగడ గిరి బాబు పర్యటించారు. ఇటీవల కాలంలో మరణించిన కుటుంబాలను గిరి బాబు పరామర్శించి ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి కుటుంబ సభ్యులకు ఏ కష్టం వచ్చినా ధైర్యంగా ఉంటానని హామీ ఇచ్చారు. గిరిబాబు మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు కష్టపడి పని చేయాలన్నారు. మెడికల్ కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల కార్యక్రమంలో ప్రతి ఒక్కరిని భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రామిశెట్టి నాని, మదినే నూకరాజు, గుడాల వెంకటరత్నం, బత్తుల నాగార్జున,శేరు కృష్ణ, కొండి శ్రీను, కొప్పన గంగారావు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత నైపుణ్య శిక్షణ ఉపాధి కల్పన



**యర్రగొండపాలెం నవంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం మండలం వై టి సి శిక్షణ కేంద్రంలో గురువారం సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ఐటీడీఏ శ్రీశైలం ప్రాజెక్టు ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత నైపుణ్య శిక్షణ %-% ఉపాధి కల్పన కార్యక్రమం లో యర్రగొండపాలెం టిడిపి ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు,అధికారులు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు. ఏరిక్షన్ బాబు మాట్లాడుతూ ఉచిత నైపుణ్య శిక్షణ ద్వారా ఉద్యోగావకాశాలు పెరుగుతాయని, స్వయం ఉపాధి అవకాశాలు సృష్టించుకోవచ్చని, గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో ఆర్థిక స్థిరత్వం పెరుగుతుందని, మహిళలకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాల ద్వారా ఆత్మనిర్భరత పెరుగుతుందని, శిక్షణతోనే శక్తి, ఉపాధితోనే భవిష్యత్తు"లి అని యర్రగొండపాలెం టిడిపి ఇంచార్జి లిగూడూరి ఎరిక్షన్ బాబు గిరిజన యువతకు సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీవో నాగేశ్వరావు, ఐటీడీఏ అధికారులు, కంచర్ల. సత్యనారాయణ, సెనగ నారాయణరెడ్డి, చేకూరి. సుబ్బారావు, మంత్రు నాయక్, సేవ్యా నాయక్, చెవుల అంజయ్య, భూమని. వెంకటేశం టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణను నిర్వహిస్తూ వైయస్సార్సీపి పార్టీ కోటి సంతకాల సేకరణ





**ప్రత్తిపాడు నవంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** వైసిపి రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు ఈ రోజు రాచపల్లి గ్రామం లో వైద్య కళాశాలల ప్రైవేటీకరణ నిరసిస్తూ వైఎస్ఆర్సిపి పిలుపుమేరకు ప్రత్తిపాడు నియోజకవర్గం కోఆర్డినేటర్ శ్రీ ముద్రగడ గిరిబాబు ఆధ్వర్యంలో రాచపల్లి గ్రామంలో గురువారం కోటి సంతకాల సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు మండల వైస్ ఎంపీపీ ఏనుగు శ్రీనివాస్ ( బంకు శ్రీను ) గ్రామ కమిటీ అధ్యక్షులు పెద్దిరెడ్డి నాని బాబు మండల వాణిజ్య విభాగ అధ్యక్షులు ఓమ్మి రమణ వైసీపీ నాయకులు సారిపల్లి గంగారాజు. గోరేల రాంబాబు. బేరే లోవరాజు. ద్రాక్షారపు రవి ద్రాక్షారపు సత్తిబాబు ఉండు రాజు తదితరులు పాల్గొన్నారు.

## కిర్లంపూడిలో శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయం వద్ద మహా అన్నదానం

సుమారు 10 వేల మంది భక్తులకు అన్నదానం






**కిర్లంపూడి,(నేటి బ్రహ్మాస్త్రం నవంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం జగపతినగరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయం వద్ద గురువారం ఆలయ కమిటీ సభ్యులు మాచపల్లి రవి,చదలవాడ బాబి,గౌతు జగన్నాధరావు,బుద్ధ సూరిబాబు,పెంటకోట నల్లబాబు,అలీషా,బొడ్డేటి అప్పారావు,తోట శేషుబాబు,గంధం బూరి,పాముల చంటి,వీరబాబు,నక్కా రమణల ఆధ్వర్యంలో గ్రామ ప్రజల సహాయ సహకారాలతో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ముందుగా ఆలయ అర్చకులు గోవర్ధనం కృష్ణమోహన్,గోవర్ధనం అంజిబాబు బాబా వారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అన్నప్రసాద నైవేద్యాన్ని నివేదించారు.ఈ అన్నదాన కార్యక్రమంలో ప్రత్తిపాడు వైసీపీ ఇంచార్జ్ ముద్రగడ గిరిబాబు,జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ తో పాటు పలువురు రాజకీయ ప్రముఖులు విచ్చేసి బాబా వారిని దర్శించుకుని అన్న ప్రసాదం స్వీకరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ 32వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీ షిర్డీ సాయినాధుని కృపా కటాక్షాలతో ప్రతి సంవత్సరం లాగే ఈ ఏడాది కూడా విజయవంతంగా అన్నదాన కార్యక్రమాన్ని పూర్తి చేశామన్నారు. మహారాష్ట్ర నుండి ఒక పరమ సాధువు బాబా వారి విగ్రహాన్ని తీసికొచ్చి ప్రతిష్టించినప్పటి నుండి భక్తుల పాలిట కొంగు బంగారమై విశేష పూజలు అందుకుంటున్నారని తెలిపారు.కిర్లంపూడి,చిల్లంగి,జగపతినగరం గ్రామాలతో పాటు వివిధ గ్రామాల నుండి బాబా వారి ప్రసాదం స్వీకరించడానికి వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## స్పందన ఫౌండేషన్ ద్వారా ఛార్జింగ్ వీల్ చైర్ బహుకరణ .



**పుల్లలచెరువు నవంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు గ్రామం ఎస్సీ పాలెం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జయరామిరెడ్డి చూపిన మానవతా హృదయం గ్రామంలో చర్చనీయాంశంగా మారింది.అదే పాఠశాలలో స్వీపర్‌గా పనిచేస్తున్న రావూరి దానమ్మ భర్త రావూరి యేసోబు పుట్టుకతోనే వికలాంగుడై నడవడానికి తీవ్రంగా ఇబ్బంది పడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న జయరామిరెడ్డి మంచి మనసుతో చీరాలకు చెందిన తన స్నేహితుడు శ్రీనివాసరావును సంప్రదించగా, ఆయన చొరవతో అమెరికాలో ఉద్యోగ రీత్యా ఉన్న దాత కూనం అంజిరెడ్డి సహకారంతో "స్పందన ఫౌండేషన్" ద్వారా దాదాపు 30,000 విలువైన ఛార్జింగ్ వీల్ చైర్‌ను అందించే ఏర్పాట్లు చేశారు.కూనం అంజిరెడ్డి సేవా దృక్పథంతో పేదలకు సహాయం చేయాలని ఒక మంచి ఆలోచనతో స్పందన ఫౌండేషన్‌ను స్థాపించి, ఆ ఫౌండేషన్ ద్వారా ఇప్పటికే ఎన్నో పేద కుటుంబాలకు సాయం అందించారు. ఆ సేవా కార్యక్రమాల పరంపరలో భాగంగా ఈసారి యేసోబుకు కూడా ఛార్జింగ్ వీల్ చైర్‌ను బహుకరించడం జరిగింది.చీరాల నుండి తమ సొంత వ్యయంతో వీల్ చైర్‌ను పుల్లలచెరువుకు తీసుకువచ్చి బుధవారం ప్రధానోపాధ్యాయుడు జయరామిరెడ్డి చేతులమీదుగా యేసోబుకు బహుకరించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, పాఠశాల సిబ్బంది స్పందన ఫౌండేషన్ సేవను ప్రశంసిస్తూ ఇలాంటి దాతృత్వం సమాజానికి ఆదర్శం అంటూ అభినందనలు తెలిపారు.

## కత్తిపూడి టిడిపి టౌన్ ప్రెసిడెంట్ గా జనార్ధన్




**శంఖవరం నవంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని కత్తిపూడి గ్రామ టౌన్ టిడిపి అధ్యక్షుడిగా కేలంగి జనార్ధన్ రావు ను నియమించారు. గురువారం సాయంత్రం స్థానిక కళ్యాణ మండపంలో నూతన కమిటీల ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించారు ఈ సందర్భంగా కత్తిపూడి లో గల పార్టీ కార్యాలయంలో రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్న ఈశ్వరుడు (శివ) మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం పోరాడేది కూటమి ప్రభుత్వమేనని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసి ప్రజా శ్రేయస్సు కై నిరంతరం తపించడం జరుగుతుందన్నారు. స్థానిక శాసన సభ్యురాలు ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పరిచేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని, పార్టీ కోసం కష్టపడి ప్రతి ఒక్కరిని గుర్తించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు టౌన్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన జనార్ధన్ మాట్లాడుతూ పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు తనకి అవకాశం కల్పించిన స్థానిక శాసన సభ్యురాలు వరుపుల సత్య ప్రభకు , రోడ్లు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ శివకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ గాబు కృష్ణ, దేశలంక వెంకటరమణ, సాధనాల లక్ష్మీ బాబు, నక్క శ్రీను, కంచిపోయిన శ్రీను, గాబు శివ, కొయ్య రమణ తదితరులు ఉన్నారు

## పీ-4 కార్యాచరణ, క్షేత్రస్థాయి ఫలితాలపై ప్రత్యేక దృష్టి పెట్టండి : ప్రత్తిపాటి





**చిలకలూరిపేట నవంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** కూటమిప్రభుత్వ ప్రధాన ఆశయమైన పీ-4 అమల్లో అధికారులు, నిర్లక్ష్యాన్ని వీడాలని, గ్రామ, మండల, పట్టణస్థాయి నాయకులతో సమన్వయం చేసుకుంటూ బంగారుకుటుంబాల కలలు, ఆశయాల్ని నిజం చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో గురువారం ఆయన పీ-4 అమలు, ప్రజలు అందించే అర్జీల పరిష్కారంపై (పీజీఆర్ఎస్) పై నియోజకవర్గ ప్రత్యేకాధికారులు, వివిధ విభాగాల అధికారులు, సిబ్బందితో ప్రత్యక సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో ముందు నిలపడంతో పాటు.. పేదరికాన్ని నిర్మూలించి, పేదల జీవితాల్లో వెలుగులు నింపాలన్న సత్సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబు పీ-4కు శ్రీకారం చుట్టారని ప్రత్తిపాటి తెలిపారు. పీ-4 విశిష్టత, విధివిధానాలపై అధికారులు అవగాహన పెంచుకొని, ఆచరణలో అద్భుత ఫలితాలు సాధించినప్పుడే ముఖ్యమంత్రి ఆశయం నెరవేరుతుందన్నారు. విజన్ %-% 2047 లక్ష్య సాధన దిశగా అభివృద్ధి, సంక్షేమంలో ఏపీని పరుగులు పెట్టిస్తున్న దార్శనిక నాయకుడి ఆలోచనల అమల్లో మనవంతు పాత్ర పోషించడం మనందరి బాధ్యతనే నిజాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించాలన్నారు. పేదరిక నిర్మూలనకు దోహదపడే పీ-4లో భాగంగా సచివాలయ సిబ్బంది గుర్తించిన బంగారు కుటుంబాల బాధ్యతల్ని మార్గదర్శులకు అప్పగించడంతో పాటు,మార్గదర్శుల ఎంపికలో అధికార యంత్రాంగం చురుగ్గా వ్యవహరించాలని ప్రత్తిపాటి సూచించారు. స్థానికంగా ఉండే ఎన్ఆర్ఐలు, వివిధ రంగాల్లో స్థిరపడిన వారి వివరాలను ఆయా గ్రామ, మండల, పట్టణ నాయకుల్ని సంప్రదించి సేకరించాలని, వారి ద్వారా మార్గదర్శులకు చేరువ కావాలన్నారు. బంగారు కుటుంబాల పూర్తి సమాచారాన్ని, పేదల స్థితిగతుల్ని ఎన్ఆర్ఐలకు వివరించి, ఏ విధంగా ఆయా కుటుంబాలను ఆదుకోవాలో తెలియచే యాలన్నారు. పేదలకు అండగా నిలవాలనే ఆలోచన ఉన్న ప్రతి ఒక్కరినీ మార్గదర్శుల జాబితాలో చేర్చాలన్నారు. కొంతమంది ఆదాయం తక్కువ ఉన్నా.. ఉన్నంతలో పేదలకు సేవ చేయాలనే సదుద్దేశంతో ఉంటారని, అలాంటివారిని ఒకచోటికి చేర్చి, వారిద్వారా బంగారు కుటుంబాలకు ఏ విధంగా న్యాయం చేయగలమనే దానిపై ఆలోచన చేయాలన్నారు. పేదరిక నిర్మూలనలో భాగస్వాములయ్యే మార్గదర్శులకు ప్రభుత్వం ఏవిధంగా అండగా ఉంటుందో, ఎలాంటి రాయితీలు, ప్రోత్సాహకాలు అందిస్తుందో స్పష్టంగా తెలియచేయాలన్నారు. అవసరమైతే నియోజకవర్గంలోని ఎన్ఆర్ఐలు, భిన్నరంగాల్లో స్థిరపడి, సమాజశ్రేయస్సుని కాంక్షించే స్థితిమంతుల వివరాలు సేకరించి, వారికి బంగారు కుటుంబాల్ని అనుసంధానిస్తూ ప్రత్యేక నెట్ వర్క్ ఏర్పాటు చేయాలని ప్రత్తిపాటి సూచించారు.ప్రజాసమస్యల పరిష్కార వేదికలో (పీజీఆర్ఎస్) భాగంగా ప్రతివారం క్రమంతప్పకుండా ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్నామని, తన ఆదేశాలు, సూచనల్ని గౌరవించి, వాటి పరిష్కారంలో ఎంత చిత్తశుద్ధితో ఉన్నామనే అంశంపై ప్రతి అధికారి, ఉద్యోగి ఆత్మపరిశీలన చేసుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. ముఖ్యమంత్రి కార్యాలయం ప్రజాసమస్యల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని, రోజువారీగా వస్తున్న అర్జీలు..పరిష్కారమయ్యేవి.. పూర్తిగా పరిష్కారమయినవి.. చివరిగా అర్జీదారుల సంతృప్తికర స్థాయిని కూడా తెలుసుకుంటున్నారని, అదేవిధంగా అధికారులు సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని ప్రత్తిపాటి సూచించారు. ప్రజల అర్జీలు అధికారులకు పంపాక, అవి ఏదశలో ఉన్నాయో, అర్జీదారుల్ని, యంత్రాం గాన్ని సంప్రదించే బాధ్యతను కార్యాలయ సిబ్బంది సక్రమంగా నిర్వర్తించాలని ప్రత్తిపాటి ఆదేశించారు. సమావేశంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, బీజేపీ నాయకులు శివనాగేశ్వరరావు,పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మదన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబు, మూడు మండలాల ఎంపీడీవోలు, పి4 మహమ్మద్ అలీ, ప్రత్యేక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లలు దాటిన వివాహం

వి ఆర్ పురం రాజుపేట అబ్బాయి

దక్షిణ కొరియా అమ్మాయి

ఒకటైన వేళ...

- కొరియా లో భారతీయ, కొరియా సాంప్రదాయాల్లో వివాహం

- ముచ్చటగా మూడుముళ్ల బంధంతో ఒక్కటైన జంట



**చింతూరు డివిజన్ న్యూస్ రిపోర్టర్ యర్రం కాశి. నవంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** పట్టుదల ఉంటే ఏదైనా సాధ్యం, కృషి ఉంటే మనసులు ఋషులు అవుతారు అన్న నానుడి నిజం చేశాడు అల్లూరి సీతారామరాజు జిల్లా విఆర్ పురం మండలం రాజుపేట కాలనీ గ్రామానికి చెందిన ముంజపు రాము దంపతుల కుమారుడు ముంజపు నాగేంద్రప్రసాద్. ఇక్కడ వి ఆర్ పురంలో ప్రాథమిక విద్యను అభ్యసించి, 2008 పదవ తరగతిలో మండల మొదటి ర్యాంకు సాధించి తద్వారా బాసర ట్రిపుల్ ఐటి లో ఇంజనీరింగ్ చదివి 2014 లో సాఫ్టువేర్ ఉద్యోగం పొందాడు. ఉన్నతమైన ఉద్యోగ రీత్యా 2018 లో కొరియా వెళ్లగా, ఉద్యోగం చేస్తూ 2022-2024 యంబిఎ గోల్డ్ మెడల్ సాధించాడు. అక్కడే పరిచయమైన కొరియా అమ్మాయి మిన్ క్యోంగ్ ని ఇష్టపడ్డారు. దక్షిణ కొరియా లోని పోచియోన్ లో ఉన్న రాధా కృష్ణ దేవాలయం లో 1 నవంబర్ 2025 న భారత హిందూ సంప్రదాయం లో మరియు 9నవంబర్ 2025న కొరియా బౌద్ధ సంప్రదాయం ప్రకారం సియోల్ లో వివాహం జరిపించుకున్నారు. ఈ సందర్భంగా సోషల్ మీడియా అంతటా వీరి కి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. అక్కడ నుండి ముంజపు నాగేంద్ర ప్రసాద్ తన గ్రామంలో పుట్టి పెరిగిన బంధుమిత్రులు స్నేహితులు ఆత్మీయులకు మీడియా సోదరుల ద్వారా సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు. కుటుంబ సభ్యుల మధ్య వారి వివాహము అత్యంత వైభవంగా జరగడం పట్ల మిత్రులు శ్రేయోభిలాషులు స్నేహితులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా తన కు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు శిరస్సు వంచి నమస్కరించాలని, నా ఎదుగుదలలో నా లైఫ్ లో ఇంతటి ఉన్నత శిఖరాలను అధిరోహించేలా ప్రోత్సహించి వెన్ను తట్టి ఇంతటి వాడిని చేసిన అమ్మ నాన్నలు కుటుంబ సభ్యులకు ఆయన ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## పెట్టుబడుల హబ్‌గా రాష్ట్రం

- నాడు జగన్ పరిశ్రమలను తరిమికొట్టాడు

- నేడు చంద్రబాబుపై నమ్మకంతో తిరిగొస్తున్నాయి

- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

**రాజమహేంద్రవరం నవంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** పెట్టుబడుల హబ్‌గా మన రాష్ట్రం నిలుస్తోందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఐదేళ్ల తర్వాత మళ్లీ రాష్ట్రంలో రీన్యూ పవర్ పెట్టుబడులు పెడుతోందని, రీన్యూ పవర్ రూ.82 వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధమైనట్లు ప్రకటించడమే అందుకు నిదర్శనమన్నారు. కాగా.. 2019లో అధికారం చేపట్టిన జగన్ ప్రభుత్వం.. వచ్చీ రావడంతోనే పీపీఏలను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుందని, దీనితో నాడు రెన్యూ ఎనర్జీ సంస్థ.. పీపీఏల రద్దు దుమారంతో రాష్ట్రానికి గుడ్ బై చెప్పేసిందని, టీడీపీ ప్రభుత్వం కుదుర్చుకున్న పీపీఏ ఒప్పందాలను కక్ష పూరితంగా, కుట్ర పూరితంగా నాడు జగన్ ప్రభుత్వం రద్దు చేసి రాష్ట్రం నుంచి పారిశ్రామికవేత్తలను వెళ్లగొట్టేలా జగన్ ప్రభుత్వం చర్యలు తీసుకుందని గుర్తు చేశారు.



పీపీఏల రద్దు వ్యవహారం నుంచే రాష్ట్రం ఇమేజ్ నాడు జాతీయంగా, అంతర్జాతీయంగా డామేజ్ అయ్యిందని ఆవేదన వ్యక్తం చేశారు. పీపీఏల రద్దు విషయంలో నాడు జగన్ ప్రభుత్వం వ్యవహరించిన తీరు సరికాదని... ఇదే విషయాన్ని కేంద్ర ప్రభుత్వం చెప్పినా, హెచ్చరించినా పట్టించుకోని పరిస్థితి అని అన్నారు. అమర్ రాజా బ్యాటరీస్, కియా అనుబంధ సంస్థలు, జాకీ, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, లులూ, బిఆర్‌షెట్టి గ్రూప్, ట్రైటాన్ ఎలక్ట్రానిక్స్, వంటి పరిశ్రమలతో పాటు ఫార్చ్యూన్ వంటి 500 కంపెనీలను కూడా జగన్ బలవంతంగా పక్క రాష్ట్రాలకు తరిమేశారని మండిపడ్డారు. అలా నాడు వెళ్ళిపోయిన సంస్థను మళ్లీ కూటమి ప్రభుత్వం రాష్ట్రానికి వచ్చేలా చేయడంతో పారిశ్రామిక వర్గాల్లో హర్షం వ్యక్తమవుతోందని పేర్కొన్నారు. నాలుగు దశాబ్దాల సుదీర్ఘ అనుభవంతో ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని పారిశ్రామికీకరణ వైపు అడుగులు వేయిస్తున్నారని, అంతర్జాతీయంగా సీబీఎన్ అంటే ఒక బ్రాండ్ అని.. ఆయన సీఎంగా ఉన్నారంటే పారిశ్రామికవేత్తలకు ఒక నమ్మకం, గౌరవమని చెప్పుకొవచ్చన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన 16 నెలల్లోనే రూ.11.20 లక్షల కోట్ల పెట్టుబడులు రావడంతో 9.5 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు రానున్నాయన్నారు. ప్రతి ఇంటికి ఒక పారిశ్రామికవేత్త లక్ష్యంతో చంద్రబాబు, లోకేష్ పని చేస్తున్నారని వెల్లడిరచారు. ఏపీ ఇండస్ట్రియల్ పాలసీ, ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ, ఎంఎస్ ఎంఈ పాలసీ, ఏపీ ప్రైవేట్ ఇండస్ట్రియల్ పార్క్ పాలసీలతో పరిశ్రమల ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం మార్గం సుగమం చేస్తోందని, రాష్ట్రం నుంచి జగన్ వల్ల నాడు వెళ్లిపోయిన పరిశ్రమలు తిరిగి వస్తుండడంతో బ్రాండ్ ఏపీ తిరిగి నిలబడిరదని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పేర్కొన్నారు.

## పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పిస్తాం-ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ





**ప్రత్తిపాడు,నవంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ఒమ్మంగిలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆధ్వర్యంలో జరిగిన నియోజకవర్గ స్థాయి మండల, క్లస్టర్,యూనిట్,గ్రామ,బూత్ కమిటీల ప్రమాణ స్వీకార కార్యక్మానికి జిల్లా పార్టీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్,నియోజకవర్గ పరిశీలకులు మెట్ల రమణబాబు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ముందుగా పార్టీ శ్రేణులు తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి జ్యోతి ప్రజ్వలన చేపట్టారు.అనంతరం ప్రమాణ స్వీకార పురస్కరించుకొని భారీ కేకు ను కట్ చేశారు.ఈ సంస్థాగత ఎన్నికలలో 12 వందల మందితో మండల,క్లస్టర్,యూనిట్,గ్రామ,బూత్ కమిటీల ప్రమాణ స్వీకార కార్యక్రమం చేపట్టారు.పార్టీలో కష్టపడి పనిచేసిన ప్రతీ కార్యకర్తకు తెలుగుదేశం పార్టీ సముచిత స్థానం కల్పింస్తుందని ఎమ్మెల్యే సత్యప్రభ ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో ఖాదీ చిన్న తరహా పరిశ్రమల వైస్ చైర్మన్ కొమ్ముల కన్నబాబు,రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టరరాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా శివ,మీసాల రాజు,నియోజకవర్గ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## రైల్వే స్టేషనులో కుక్కల బెడదపై స్పందించిన యంత్రాంగం

-నగరపాలక సంస్థ కమిషనర్ కి కృతజ్ఞతలు తెల్పిన రైల్వే అధికారులు, సలహా సంఘ సభ్యులు





**రాజమహేంద్రవరం, నవంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** రాజమండ్రి రైల్వే స్టేషనులో కుక్కల బెడదను నివారించాలని చేసిన విజ్ఞప్తికి నగరపాలక సంస్థ కమిషనర్ స్పందించి తగు చర్యలు తీసుకోవడం అభినందనీయమని రైల్వే అధికారులు, సలహాసంఘ సభ్యులు హర్షం వ్యక్తంచేసారు. అధికారుల తరపున స్టేషన్ మేనేజర్ ఏవీఎస్ రంగనాథ్, రైల్వే స్టేషన్ అభివృద్ధి అడ్వైజరీ బోర్డు కమిటీ సభ్యులు పివి సుబ్రమణ్యం, యానాపు ఏసు ఈమేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ, స్టేషన్ ప్రాంగణం, ప్లాట్‌ఫారమ్‌లలో దాదాపు 50 వీధి కుక్కలు తిరగడం వలన ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులు, భయాందోళనల గురించి ప్రస్తావిస్తూ వినతిపత్రం ఇచ్చామని గుర్తుచేసారు. తమ వినతిపై . తక్షణమే స్పందించి పెద్ద ఎత్తున వీధి కుక్కలను పట్టుకుని షెల్టర్ కి తరలించారని, మిగిలిన కుక్కలు అక్కడ నుంచి పారిపోయాయని పేర్కొన్నారు. తమ వినతికి స్పందించి చర్యలు తీసుకున్న కమిషనర్ కి కృతజ్ఞతలు, అలాగే కుక్కలను పట్టుకుని షెల్టర్ కి తరలించిన సిబ్బందికి అభినందనలు చెబుతున్నామని తెలిపారు.

## చందువోలు రాజాకి శుభాకాంక్షలు తెలిపిన తిరుమాలి టిడిపి నాయకులు



**ఏలేశ్వరం,నవంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆశీస్సులతో కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం,ఏలేశ్వరం మండలం తిరుమాలి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా చందువోలు రాజా నియమితులై గురువారం ఆయన ఒమ్మంగిలో ప్రమాణ స్వీకారం చేసి తిరుమాలి గ్రామానికి విచ్చేసిన సందర్భంగా తిరుమాలి టిడిపి నాయకులు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఏలేశ్వరం సొసైటీ అధ్యక్షుడు సూతి బూరయ్య, యువ నాయకులు సూతి ప్రభాకర్, తోట నాగేంద్ర,నాయకులు ఊర నాని,కుసుమంచి కుమార్,కానూరి లచ్చబాబు తదితరులు ఈ సందర్భంగా శాలువా కప్పి సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు.నూతన గ్రామ పార్టీ అధ్యక్షుడు చందువోలు రాజా నాయకత్వంలో పార్టీ బలోపేతం చేయడమే కాకుండా గ్రామాన్ని అభివృద్ధి చేయాలని వారు ఆకాంక్షించారు.

## శ్రీశైల దేవస్థానంలోసాంస్కృతిక కార్యక్రమాలు







**శ్రీశైలం నవంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగావెంకట అన్నమాచార్య సేవాట్రస్ట్, విశాఖపట్నం వారిచే సంప్రదాయ నృత్యప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్యకార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో వాతాపి గణపతిం, విఘ్నరాజం, నాగేంద్రహారాయ, భో..శంభో భవ్య, గీతిక, సాహితీ, దీపశ్రీ తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

# ఎవడో రామశర్మ అంట.. అతనితో ప్రెస్ మీట్ ....వహ్వా ఏమి ట్రిక్స్ ఈవీఎం

రాజమండ్రి ప్రెస్ క్లబ్ లో వై యస్ ఆర్ సి పి నాయకుల పాత్రికేయుల సమావేశం...

మెడికల్ కాలేజీలు ప్రైవేట్ పరం చేయాలని చూస్తున్నారు అడ్డుకుంటాం......

నిన్న జరిగిన ర్యాలీ విజయవంతం....


డైవర్షన్ పాలిటిక్స్ చేయకండి...




**రాజమహేంద్రవరం నవంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** ఈవీఎం %మీరా% కార్యదర్శి మణికంఠ ప్రెస్ క్లబ్ కు ఫోన్ చేసి అజ్ఞాత వ్యక్తి ప్రెస్ మీట్ అని చెప్పడం వాస్తవం కాదా! లిక్కర్ ఆడియో వ్యవహారం, బ్లేడ్ బ్యాచ్ల వీరంగం మిగతా పిర్యాదులు తప్పు దోవ పట్టించడానికి రామశర్మ ను ఆయుధంగా వాడుతున్న ఈవీఎం నీకు సాటి రారు ఎవ్వరు... స్థానిక రాజమండ్రి సిటీ ప్రెస్ క్లబ్ లో పాత్రికేయుల సమావేశం నిర్వహించిన మజ్జి అప్పారావు, బిల్డర్ చిన్న, పులి సాగర్ తదితరులు.... నిన్న జరిగిన ర్యాలీ విజయవంతం చేసిన నాయకులు పార్టీ శ్రేణులు ప్రజలకు కృతజ్ఞతలు.... ప్రజల నినాదమే ఇది ... పేద మధ్య తరగతుల విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలని మా జగనన్న పార్టీ ఆకాంక్ష.... ప్రభుత్వ ఆస్తులను అన్యాక్రాంతం చేస్తే చుస్తూ ఊరుకోం.... భరత్ పోరాటం ప్రజల కొరకే...ప్రజల శ్రేయస్సు కోసమే...నిరంతరం ప్రజల కోసమే...విద్యార్థుల చదువు కోసమే...ప్రభుత్వ ఆస్తుల రక్షణ కోసమే... శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ వ్యాఖ్యలు ఆయన సంస్కారం నకు నిదర్శనం వంట మనిషి పాలేరు అంటూ మాట్లాడటం బాధాకరం బడుగు బలహీన వర్గాలు మీకు లోకువా! వెనుక బడిన జాతి వెళ్ళమని హీనంగా మాట్లాడుతున్నారు... అసలు సోము వీర్రాజు గారిని మాటలు అంటే ఆయన మాట్లాడాలి మరి కందకు లేని దురద కత్తిపీట కు ఎందుకు.... మీ మాటల ఆధారంగా అట్రాసిటీ కేసు పెట్టటం జరుగుతుంది అని పులి సాగర్ అన్నారు... ఈవియం శాసనసభులు రాజమండ్రి మనస్తత్వం గురివింద గింజలా ఉంది...విశ్వసనీయత మరియు విలువలు గురించి మాట్లాడుతున్నారు... డైవర్షన్ పాలిటిక్స్ కి కేర్ ఆఫ్ అడ్రస్ ఆదిరెడ్డి వాసు కొత్త విషయం తెర మీదకు తెచ్చారు... శర్మ ప్రెస్ మీట్..అజ్ఞాత వ్యక్తి ప్రెస్ మీట్ ఇవాళ 11 అని మీ కార్యదర్శి మణికంఠ ఫోన్ చేసిన మాట వాస్తవమా కదా అజ్ఞాత వ్యక్తి రామశర్మ మునుపు %శ్రా% పెట్టిన వ్యక్తి అని తెలియదా మీకు.. బాల్య స్నేహితుడు అన్న ఒకేఒక కారణం తో భరత్ అతనితో పెట్టుకున్నందుకు మిత్ర ద్రోహం అంటారు అతని మాటలు విన్నాక... దీనిని %జుఎవీ% శాసనశభులు అతనితో లోపాయికారి ఒప్పందం తో 18 నెలల నుండి తప్పించుకుని తిరుగుతున్న రామశర్మ ను వెతికి పట్టుకుని సమావేశం పెట్టించిన మీరు చంద్రబాబు కంటే ముదురు.... దేవీ సన్స్ శివ విషయం లో రామశర్మ మీద చెక్ బౌన్స్ కేసు నడుస్తున్న విషయం కూడా వీళ్లకు తెలియదంటే ఏమనాలి వీళ్ళని..... అతను వచ్చిన 18 నెలలకే రామశర్మ చేస్తున్న పనులకు భరత్ అతనిని పక్కన పెట్టడం మీకు తెలియదు పేపర్లు చదవాలి మీరు...ఇప్పుడు ప్రభుత్వం ఏర్పడి సుమారు రెండు సంవత్సరాలు అయ్యాక రామశర్మ ను తెరమీదకు తెచ్చి ఏమి డ్రామా. ప్రజలు విజ్ఞులు అన్ని తెలుసు వాళ్ళకు. విశ్వసనీయత విలువలు గురించి శాసన సభ్యులు మాట్లాడారు నిజమే మీరే చెప్పాలి మా జగనన్న పార్టీ మొదటి శాసనమండలి సభ్యులు మీ తండ్రి గారే విశ్వసనీయత నిజమైన సాక్షి.. విలువలు రామశర్మ ను తెరపైకి తెచ్చి అతనిని పావు లా వాడుకోవడం నువ్వు చేస్తున్న రాజకీయం ఇదే ప్రత్యక్ష సాక్ష్యం...ఊసరవెల్లి రంగులు కూడా మీలా మార్చేదేమో.... భరత్ ది ఒకటే లక్ష్యం ప్రజలు వారి సంక్షేమం వారి బిడ్డల విద్యా నగర అభివృద్ధి మీరు ఎన్ని జిమ్మిక్కులుంచేసినా ఇదే మా ఎజెండా....

# ప్రమాద భరితంగా కామరాజర్ చిల్డ్రన్స్ పార్క్ పలుమార్లు అధికారులకు తెలిపి నా స్పందించని ప్రాంతీయ పరిపాలన,ప్రజా పనులశాఖ అధికారులు



**యానం నవంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** యానాం పశువుల ఆసుపత్రి సమీపంలో ఉన్న చిన్నపిల్లలు ఆడుకోవడం కోసం ప్రజాపనుల శాఖ ద్వారా సుమారు 50 లక్షల రూపాయలతో నిర్మించిన కామరాజర్ చిల్డ్రన్స్ పార్క్ ప్రమాద భరితంగా ఉన్నవైనం పలుమార్లు సంబంధిత అధికారులకు మరియు ఉన్నతాధికారులకు తెలిపినా నిద్రమత్తులో ప్రాంతీయ పరిపాలన అధికారి అంకిత్ కుమార్ ఐ.ఎ.ఎస్ మరియు ప్రజాపనుల శాఖ అధికారులు.. ఈపార్క్ లో ఒంటె ఆకారంలో ఉన్న కట్టడంపై ఇనుపరాడ్డు బయటికి వచ్చి పిల్లలకు ప్రమాద భరితంగా ఉన్నదని, అలాగే జారుడుబల్లపై పిల్లలు జారాలంటే మెట్లపైనుండి ఎక్కి జారుడు బల్లనుండి పిల్లలు జారుతూ కిందకు వస్తారని మెట్లపైఉన్న వెదురు గెడలా పోలివున్న కట్టడం సిమ్మెంటు రాలిపోయి దానినుండి ఇనుపరాడ్డు బయటికి రావడం వల్ల చిన్నపిల్లలకు ఎప్పుడు ప్రమాదం సంభవిస్తుందోనని పిల్లల తల్లిదండ్రులు ప్రాంతీయ పరిపాలన, ప్రజాపనుల శాఖ అధికారులపై ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే విద్యుత్ పోల్ నుండి విద్యుత్ వైరు బయటికి రావడం జరిగిందని పిల్లలు ఆడుకుంటూ ఆవిద్యుత్ వైరును పట్టుకుంటారేమోనని భయభ్రాంతుకు గురవుతున్నామని, పార్కులో శుభ్రత లేదని,ప్రజాపనుల శాఖ కార్యాలయంలో సుమారు 250 మంది కార్మికులు ఉన్నా ఈపార్కు అపరిశుభ్రంగానే ఉంటుందని అలా అపరిశుభ్రముగా ఉండడంవల్ల పాములు చేరేఅవకాశం ఉన్నదని, ఈపార్కులో త్రాగునీరు మరియు మరుగుదొడ్లు ఉండాలని అవికూడా లేకుండా అధికారులు చిల్డ్రన్స్ పార్క్ ను ఎలా కట్టారని,నాణ్యత లేకుండా పార్కులు కడుతూ పార్కులు కట్టే సమయంలో ఇంజనీర్ల పర్యవేక్షణ లేకపోవడం వల్ల ఈ పార్కులో కట్టడాలు శిథిలావ్యవస్థలో ఉన్నాయని ఇకనైనా ఈ పార్కును పిల్లలకు ప్రమాద భరితముగా కాకుండా పిల్లలు ఆడుకునే విధంగా పరిశుభ్రంగా ఉండేలా పిల్లలకు అందుబాటులోకి తేవాలని పలువురు పర్యాటకులు,ప్రజలు విమర్శించుకుంటున్నారు.

# బిర్సాముండా జయంతోత్సం విజయవంతం చేయాలి

కొయ్యూరు మండల అబ్జర్వర్ రొంగలి గోపి శ్రీనివాస్

**కొయ్యూరు, అల్లూరి జిల్లా నవంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** జిల్లా కేంద్రమైనపాడేరులో ఈనెల 16న నిర్వహించనున్న గిరిజన స్వతంత్ర సమరయోధుడు భగవాన్ బిరస ముండా 150వ జయంతోత్సవ కార్యక్రమానికి ప్రజలంతా స్వచ్ఛందంగా బారీగా తరలిరావాలని బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు, కొయ్యూరు మండల పరిశీలకులు రొంగలి గోపి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈనెల 16న అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరులో వనవాసి కళ్యాణ్ ఆశ్రమం ఆధ్వర్యంలో నిర్వహించనున్న జనజాతి గౌరవ్ దివస్ భగవాన్ బిర్సాముండా 150 జయంతి వేడుకల విజయవంతనికై బిజెపి ఆధ్వర్యంలో కొయ్యూరులో జరుగుతున్న ప్రచార కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ప్రచారంలో భాగంగా రాజేంద్రపాలెం అల్లూరి సీతారామరాజు పార్కును సందర్శించి విప్లవ జ్యోతి అల్లూరికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...స్వతంత్ర సమరంలో బ్రిటిష్ సామ్రాజ్యవాదులను ధైర్యంగా ఎదిరించి తన విల్లంబులతో వీరోచిత పోరాటం చేసిన గిరిజన స్వతంత్ర సమరయోధుడు భగవాన్ బిర్సా ముండా అని కొనియాడారు. ఎందరో గిరిజనులను చైతన్యపరచి స్వతంత్ర ఉద్యమానికి సన్నద్ధం చేశారన్నారు. అటువంటి మహనీయుని 150వ జయంతి కార్యక్రమాన్ని పాడేరులో నిర్వహిస్తుండగా ఆ కార్యక్రమానికి ఒడిస్సా ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా విచ్చేస్తుండడం హర్షించదగ్గ విషయం అన్నారు. ప్రజలంతా స్వచ్ఛందంగా తరలివచ్చి జయంతోత్సవ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సింహాచలం, ఓబీసీ మోర్చా జిల్లా నేత సుబ్రహ్మణ్యం, బిజెపి



మండల ప్రధాన కార్యదర్శి పద్మరాజు, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు అరిమెల రాజు, సొసైటీ డైరెక్టర్ చంద్రరావు బిజెపి నేత మేడిబోయిన చక్రరావు, అన్నపూర్ణ ఉష తదితర పలువురు పాల్గొన్నారు.

# ఈనెల 15న జోడేఘాట్ నుండి సిపిఐ 100 సంవత్సరాల ముగింపు సభ జాత ప్రారంభం

**బెల్లంపల్లి నవంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో గురువారం భాషెట్టి బంగారం విజ్ఞాన్ భవనులో భారత కమ్యూనిస్టు పార్టీ బెల్లంపల్లి పట్టణ సమితి ఆధ్వర్యంలో కరపత్ర ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ మాట్లాడుతూ...సిపిఐ పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభసందర్భంగా శతజయంతి ఉత్సవాల ముగింపు భారీ బహిరంగ సభ డిసెంబర్ 26న ఖమ్మంలో నిర్వహించడం జరుగుతోందని,ఈ సభకు అన్ని రాష్ట్రాలతో పాటు 40 దేశాలకు సంబంధించి ప్రతినిధులు పాల్గొనడం జరుగుతోందని,ముగింపు సభ సందర్భంగా రాష్ట్రంలో మూడు జాతాలు నిర్వహించడం జరుగుతుందని,ఈనెల 15వ తారీకు నుండి కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా జోడేఘాట్ నుండి బస్సు జాత ప్రారంభమవుతుందని వారన్నారు.ఈ జాతాకు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి,సిపిఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కల్లపల్లి శ్రీనివాసరావు,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేనా శంకర్,దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి మారుపాక




అనిల్ కుమార్,ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కే.మణికంఠ రెడ్డి లు నాయకత్వం వహిస్తారని,వీరితోపాటు ప్రజానాట్యమండలి సభ్యులు జాతలో పాల్గొంటారని,అలాగే సిపిఐ పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మంచిర్యాల జిల్లా మూడు నియోజకవర్గాల నుండి 100 బైకులు ఈ జాతాలో పాల్గొంటారని,ఈ జాత ఈనెల 15న ఉదయం 11 గంటలకు జోడేఘాట్ లో మొదలై,ఆసిఫాబాద్,రెబ్బెన, తాండూర్,బెల్లంపల్లి,సోమగగూడెం, మందమర్రి,రామకృష్ణాపూర్,మంచిర్యాల లో సాయంత్రం 6:30 నిమిషాలకు ముగుస్తుందన్నారు.అలాగే జత కొనసాగుతూ ఉమ్మడి కరీంనగర్,ఉమ్మడి హనుమకొండ,వరంగల్,మహబూబాద్, 21న భద్రాచలంలో ముగుస్తుందని ఈ జాతలో పార్టీ నాయకులు, ప్రజాసంఘాల నాయకులు,కార్మికులు, కర్షకులు,అశేష ప్రజానీకం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారి కోరినారు.ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి మాట్లాడుతూ..వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జోడేఘాట్ నుండి మొదలయ్యే ఈ జాతను అన్ని వర్గాల ప్రజలు ఆదరించి జయప్రదం చేయాలని పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యకర్తలు మరియు అన్ని వర్గాల ప్రజలు జయప్రదం చేయాలని వారు కోరినారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ, పట్టణ సహాయ కార్యదర్శి బొల్లం తిలక్ అంబేద్కర్,కార్యవర్గ సభ్యులు చిప్ప నరసయ్య,ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కొంకుల రాజేష్,జిల్లా సమితి సభ్యులు రత్నం రాజం,పట్టణ కార్యవర్గ సభ్యులు బొంకూరి రామచందర్,మహేందర్, తదితరులు పాల్గొన్నారు...

## కేసుల విచారణలో నాణ్యతే లక్ష్యంగా విధులు నిర్వర్తించాలి

– రైటర్లతో సమీక్షలో జిల్లా ఎస్పీ మార్గనిర్దేశం





కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 13 (అఖండ భూమి న్యూస్): జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో గురువారం జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, స్టేషన్ రైటర్లు, సర్కిల్ , డీఎస్పీ ఆఫీస్ రైటర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, కేసుల దర్యాప్తు, విచారణ , పరిశోధనలో నాణ్యతా ప్రమాణాలు అత్యంత కీలకమని పేర్కొన్నారు. ముఖ్యంగా సిసిటిఎన్ఎస్ వ్యవస్థలో కేసులకు సంబంధించిన అన్ని వివరాలు సమయానుసారంగా అప్డేట్ అవుతూ ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని రైటర్లకు సూచించారు. సాక్షుల మరియు ప్రత్యక్ష సాక్షుల వాంగ్మూలాలు ప్రతి కేసులో కీలక పాత్ర పోషిస్తాయని ఎస్పీ గుర్తుచేశారు. తప్పుడు లేదా నేరస్థులకు అనుకూలంగా ఇచ్చే స్టేట్మెంట్లు విచారణ నాణ్యతను దెబ్బతీస్తాయని తెలిపారు. ఎఫ్ఐఆర్ నుంచి చార్జీషీట్ వరకు అన్ని వివరాలు స్పష్టంగా, సమగ్రంగా, తప్పులు లేకుండా నమోదు చేయడం ప్రతి రైటర్ బాధ్యత అని సూచించారు. బాధితునికి సమయానికి న్యాయం జరగేలా ప్రతి చర్య ఉండాలని, “బాధితునికి న్యాయం లభిస్తేనే చట్టంపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతుంది ఎ అదే పోలీస్ బాధ్యత” అని ఎస్పీ తెలిపారు .ఈ సమావేశంలో అదనపు ఎస్పీ కె. నరసింహ రెడ్డి, ఇతర అధికారులు మరియు జిల్లాలోని అన్ని రైటర్లు పాల్గొన్నారు.

## డీజీపీ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్న కామారెడ్డి జిల్లా పీఆర్వో...

– అభినందించిన జిల్లా ఎస్పీ యం. రాజేశ్ చంద్ర.,

– మీ రాత –ప్రజల్లో విశ్వాసం పెంచి పోలీసు ప్రతిష్ట పెరగాలి..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** హైదరాబాద్లోని పేట్లబుర్జ్ సిటీ పోలీస్ ట్రైనింగ్ సెంటర్లో మూడు రోజులపాటు జరిగిన పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ (పీఆర్వో) శిక్షణ శిబిరం గురువారం ఘనంగా ముగిసింది. ముగింపు కార్యక్రమంలో డీజీపీ శివదర్ రెడ్డి, శిబిరంలో ప్రతిభ కనబర్చిన పీఆర్వోలను అభినందించి ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ (పి ఆర్ ఓ) జి. రాములు అద్భుత ప్రతిభ కనబరచి, తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివదర్ రెడ్డి, చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నారు. ఈ నేపథ్యంలో గురువారం రోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ యం. రాజేశ్ చంద్ర, పీఆర్వో రాములు ని అభినందించి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ %–% “పీఆర్వోలు ప్రజలతో పోలీసులను కలిపే వంతెనలుగా ఉండాలి. ప్రతి సంఘటనలో పోలీసు శాఖ యొక్క నిజమైన రూపాన్ని సమాజానికి చేరవేయడం మీ ప్రధాన బాధ్యత. మీ మాట, మీ రాత ప్రజల్లో విశ్వాసం కలిగించేలా ఉండాలి. సమాచారం స్పష్టంగా, సమయానికి అందించడం ద్వారా పోలీసు శాఖ ప్రతిష్ట మరింత బలపడుతుంది. ఈ సోషల్ మీడియా యుగంలో ప్రొఫెషనల్ కమ్యూనికేషన్ అత్యంత కీలకం” అని పేర్కొన్నారు. ఎస్పీ ప్రోత్సాహానికి కృతజ్ఞతలు తెలుపుతూ, పీఆర్వో జి. రాములు శిక్షణలో నేర్చుకున్న అంశాలను ప్రజా సేవలో మరియు కమ్యూనికేషన్ వ్యవస్థ అభివృద్ధిలో వినియోగిస్తానని తెలిపారు.

## శ్రీశైలంలో ముఖ్యంగా నిరుద్యోగులకు ఉపాధి కల్పిం ఎందుకు కృషి చేస్తున్నాం ఎమ్మెల్యే బుడ్డారాజశేఖర్ రెడ్డి






**శ్రీశైలం నవంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలంలో జగద్గురు పీఠాధిపతి డాక్టర్ చిన్న సిద్ధ రామ పండితారాధ్య శివాచార్య మహాస్వామిజి ఆధ్వర్యంలో కంబి మండపం యాత్ర నివాస్ కు భూమిపూజ నిర్వహించారు కంబి మండపం భూమిపూజ శంకుస్థాపనలో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డిఆలయ చైర్మన్ రమేష్ నాయుడు పాల్గొన్నారు శ్రీశైలం జగద్గురు పీఠాధిపతి చిన్న సిద్ధ రామ శివాచార్య మహా స్వామీజీ ఆధ్వర్యంలో సుమారు 200 కోట్లతో కర్ణాటక భక్తుల కోసం కంబి మండపం యాత్ర నివాస్ వసతి గదులు నిర్మించేందుకు జగద్గురు పీఠాధిపతి శ్రీకారం చుట్టారు కంబి మండపం యాత్ర నివాస్ వసతి గదుల నిర్మాణానికి అర్చకులు,పీఠాధిపతి,ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి చైర్మన్ రమేష్ నాయుడు ప్రత్యేక పూజలు నిర్వహించి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు ఈ సందర్భంలో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ త్వరలోనే ఈగలపెంట నుండి శ్రీశైలానికి రోప్ వే వస్తుందని పీఎం మోడీతో సీఎం చంద్రబాబు మాట్లాడి శ్రీశైలానికి చెందిన అటవీ భూములను పరిష్కరించనున్నారని ఎమ్మెల్యే అన్నారు శ్రీశైలానికి చెందిన అటవీ భూములు కూడా తరువాత మరింతగా శ్రీశైలం అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు.....

## శబరిమల 2 అయ్యప్ప స్వామి ఆలయ రోడ్డు జంగిల్ క్లియరెన్స్ పనులు





**కొయ్యూరు, అల్లూరి జిల్లా నవంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని కొయ్యూరు సమీపంలో నిర్మాణంలో ఉన్న శబరిమల 2 శ్రీ అయ్యప్ప స్వామి ఆలయానికి చేరుకునే రహదారి పనులు వేగంగా ప్రారంభమయ్యాయి. ఆలయ నిర్మాణానికి మెటీరియల్ సులభంగా చేర్చేందుకు అవసరమైన మట్టి రహదారికి మార్గం కోసం జంగిల్ క్లియరెన్స్ (అడవి శుభ్రపరిచే పనులు) గురువారం ప్రారంభమయ్యాయి.సుమారు 6 అడుగుల వెడల్పుతో, 3 కిలోమీటర్లు పొడవు ఉన్న రహదారి కోసం పొదలు, తుప్పలు డొంకలు అడవి గడ్డి వంటి అడ్డంకులను తొలగిస్తూ ట్రస్ట్ సభ్యులు, చేశారు. శ్రీ అయ్యప్ప స్వామి సేవా సంఘం ట్రస్ట్ చైర్మన్ ధనకొండ ఎస్.ఎస్.ఎన్.వి. సత్యనారాయణమూర్తి (

**శివాలయం పంతులు )మాట్లాడుతూ...**

“అయ్యప్ప స్వామి ఆలయం నిర్మాణం వేగవంతంగా సాగేందుకు రహదారి అత్యవసరం. భక్తులు, గ్రామస్థుల సహకారంతో జంగిల్ క్లియరెన్స్ పనులు ప్రారంభించాం. త్వరలో మట్టి రోడ్డుపూర్తవుతుందిఅని తెలిపారు. ఆలయ నిర్మాణానికి మొత్తం రూ. 2.5 కోట్ల అంచనా ఉండగా, భక్తుల సహకారంతో పనులు వేగంగా ముందుకు సాగుతున్నాయి. రహదారి పనులు పూర్తయిన వెంటనే భవిష్యత్తులో కాంపౌండ్ వాల్, గర్భ గుడి నిర్మాణం, గోపురం పనులు ప్రారంభించనున్నారు. గ్రామస్థులు ఈ అభివృద్ధిని స్వాగతిస్తూ, ఈ పవిత్ర యజ్ఞంలో గ్రామస్తులందరూ తమ వంతు సహాయ సహకారాలు అందించి భాగస్వాములు కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## వైసీపీ అధినేత జగన్మోహన్రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ముదునూరి



**ప్రత్తిపాడు, నవంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** మాజీ ముఖ్యమంత్రి,వైసిపి అధినేత వైయస్ జగన్మోహన్రెడ్డిని ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి నేత,నరసాపురం పార్లమెంట్ పరిశీలకుడు ముదునూరి మురళి కృష్ణంరాజు గురువారం తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.నరసాపురం పార్లమెంట్ పరిధిలోని నియోజకవర్గాల్లో రాజకీయ పరిణామాలపై చర్చించడంతో పాటు పార్టీలో ప్రస్తుతం చేస్తున్న కార్యక్రమాలపై ఆరా తీశారని తెలిసింది.అలాగే కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంనుండి వైసీపీలో క్రియాశీలకంగా పనిచేస్తున్న మురళి రాజును ప్రత్తిపాడు నియోజకవర్గంలోని తాజా రాజకీయాలపై కూడా చర్చించారని తెలుస్తోంది.

## జిల్లా విద్యాశాఖ అధికారి డౌనూరు ఆశ్రమ పాఠశాల తనిఖీ

విద్యార్థి హాజరు 75 శాతం తగ్గకుండా చూడండి




**కొయ్యూరు, అల్లూరి జిల్లా నవంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు 75శాతం తగ్గకుండా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మాజీ అన్నారు.మండలంలోని డౌనూరు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల ను అల్లూరి సీతారామరాజు జిల్లా విద్యాశాఖాధికారి బ్రహ్మాజీ రావు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు పలుసూచనలు సలహాలు అందించారు . విద్యార్థుల వ్యక్తిగత హాజరు 75 శాతం తగ్గకుండా చూడాలని లేకుంటే తల్లికి వందనం పథకానికి అనర్హులు అవుతారని అన్నారు.విద్యార్థుల విద్యా స్థాయిలు తగ్గకుండా వెనుకబడిన విద్యార్థులకు టి ఏ ఆర్ ఎల్ విధానంలో అదనపు తరగతులు బోధించాలన్నారు.లాంగ్ ఆబ్సెంట్ విద్యార్థులు లేకుండా చూడాలని అలాంటి విద్యార్థులు ఉంటే వెంటనే బడికి వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఈయన వెంట జిల్లా ఏ ఎల్ ఎస్ ఓకుర్మారావు, ఎంఈఓ రాంబాబు, ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్ కోటి ,ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుడు జలుమూరి వెంకట గిరిబాబు,పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు

## ఈనెల 15న జరిగే సీఐటీయు జిల్లా 3వ మహాసభను జయప్రదం చేయండి





**బెల్లంపల్లి నవంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో సీఐటీయు ముఖ్య నాయకుల సమావేశం గురువారం సీఐటీయు కార్యాలయంలో జరిగింది.ఈ సందర్భ%శీ%గా భి.మధు సీఐటీయు రాష్ట్ర కార్యదర్శి హాజరై అయన మాట్లాడుతూ..కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికుల కనీస హక్కులు, జివన ప్రమాణాలను కాలరాస్తు పెట్టుబాడీదారులకు కార్పొరేట్ కంపెనీలకు లాభాలు చేకూర్చాడానికి లేబర్ కోడ్స్ తెచ్చిందన్నారు.ఈ లేబర్ కోడ్స్ ను రాష్ట్రంలోని కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల పని గంటలు పెంచుతు 282 జివోను తెచ్చిందన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులను బానిసలుగా మారుస్తుంది. కార్మికులు పోరాడి తెచ్చుకున్న హక్కుల రక్షణకై,కనీస వేతనాలు సాధనకై,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు తిప్పికోట్టడానికి కార్మికులు ఐక్యంగా పోరాటాలకు సిద్ధం అవ్వాలని సీఐటీయూ పిలుపునిచ్చారు.అదే విదంగా జిల్లాలో అసంగటిత రంగాల కార్మికులు,స్కిం వర్కర్ల,కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఉద్యోగ,కార్మికులు ఎదుర్కొంటున్న అన్ని రకాల సమస్యలపై సీఐటీయూ పోరాటాలు నిర్వహిస్తుంది. రాబోయే 3 ఏళ్ల కాలంలో ప్రభుత్వల విధానాలు కార్మికుల సమస్యలపై చేయాల్సిన పోరాటాల గురించి చర్చించుకోవడం కొరకు ఈ జిల్లా మహాసభలు జరుగుతున్నాయన్నారు.ఈ జిల్లా మహాసభలకు ఉద్యోగ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ సమావేశంలో వంగూరి రాములు సిఐటియు రాష్ట్ర కోశాధికారి,పైళ్ల ఆశయ్య వృత్తి సంఘాల రాష్ట్ర కన్వీనర్,సంకె రవి సిఐటియు మాజీ జిల్లా కార్యదర్శి అబ్బోజు రమణ దుంపల రంజిత్ కుమార్ సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు,జి.ప్రకాష్ భానుమతి రాజలింగు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు,దూలం శ్రీనివాస్ సమ్మక్క సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శులు, చల్లూరి దేవదాస్ సిఐటియు మండల కన్వీనర్ తదితరులు పాల్గొన్నారు...

## వధూవరులను ఆశీర్వదించిన బండ్రు....



**ఆలేరు నవంబర్ 13. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట గ్రామానికి చెందిన నంగునూరి రాజ్యలక్ష్మి నాగేందర్ ల కుమారుడు సాయి చరణ్ వివాహం గురువారం నాడు సికింద్రాబాద్లోని బోయినపల్లి లోని అశోకు గార్డెన్స్ లో జరిగింది. ఈ వివాహ మహోత్సవానికి రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్ పర్సన్ బండ్రు శోభారాణి ప్రభాకర్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, వధూవరుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు....

## వివాహ వేడుకలలో పాల్గొన్న తాజా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్.....



**భువనగిరి నవంబర్ 13. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని పులిగిల్ల గ్రామానికి చెందిన మహేశ్వర్ రెడ్డి కుమార్తె వివాహం గురువారం నాడు మేడ్చల్ రంగారెడ్డి జిల్లా ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని ఔషపూర్ లోని పిపిఆర్ గార్డెన్లో జరిగింది. ఈ వివాహ మహోత్సవానికి జిల్లా పరిషత్తులు తాజా మాజీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీబీనగర్ మాజీ వైస్ ఎంపీపీ గణేష్ రెడ్డి, నాయకులు ఇంద్రారెడ్డి, వెంకట్ రెడ్డి, వధూవరుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు....

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య గౌడ్....





**ఆలేరు నవంబర్ 13. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురి వివాహాలు గురువారం నాడు వేరువేరు ప్రాంతాలలో జరిగాయి. ఈ వివాహ మహోత్సవానికి ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వధూవరుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు....

## 100 సంవత్సరాల భారత కాంగ్రెస్ పార్టీ ముగింపు ఉత్సవాలను విజయవంతం చేయాలి..!



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా. భారత కమ్యూనిస్టు పార్టీ. సీపీఐ. కార్యాలయంలో విలేకరుల సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కామారెడ్డి జిల్లా కార్యదర్శి. ఎల్ దశరథ్ మాట్లాడుతూ. భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాలు ముగింపు ఉత్సవాలు ఈనెల 15వ తేదీ నుండి ఉదయం 11 గంటలకు బాసర నుండి ప్రారంభమై. నిజాంబాద్ మీదుగా కామారెడ్డి కేంద్రానికి 15వ తేదీ 5 గంటల 30 నిమిషములకు కొత్త బస్టాండ్ వద్ద బహిరంగ సభ ఉంటుందని ఆయన అన్నారు. భారతదేశం గడ్డపైన సిపిఐ వందేళ్లు ముగింపు ఉత్సవాలు నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి సిపిఐ. జాతీయ కార్యవర్గ సభ్యురాలు కామ్రేడ్ పశ్య పద్మ . కామ్రేడ్ ఎస్ డి. వలివుల్లా ఖాద్రి. ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ నరేంద్ర ప్రసాద్, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కోశాధికారి కళాబృందం పాల్గొంటుందని ఆయన అన్నారు. అదేవిధంగా సిపిఐ గ్రామ మండల జిల్లా స్థాయి కార్యకర్తలు పాల్గొని భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల ముగింపు ఉత్సవాలను పాల్గొనాలని అట్లాగే డిసెంబర్ లో 25న ఖమ్మంలో లక్షలాదిమందితో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. 40 దేశాల కమ్యూనిస్టు ప్రతినిధులు హాజరవుతారనీ అన్నారు. 15వ తేదీన ప్రెస్ మిత్రులు ప్రజా సంఘాలు కార్మిక సంఘాలు మేధావులు విద్యార్థి సంఘాలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## నూతన తహసిల్దార్ ను మర్యాదపూర్వంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు....



**తుర్కపల్లి నవంబర్ 13. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల నూతన తాసిల్దారుగా పదవి బాధ్యతలు చేపట్టిన జల కుమారిని గురువారం నాడు కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు ఎరుకల వెంకటేష్ గౌడ్. తుర్కపల్లి మండల మాజీ సర్పంచ్ సోమల్ల వెంకటేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కోట సురేష్, నాయకులు బండారి శ్రీను, తలారి అశోక్, నల్ల రాజు, జెరిపోతుల కరుణాకర్, మహేష్, యాదగిరి, రెవెన్యూ ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు....

## వధూవరులను ఆశీర్వదించిన ప్రభుత్వ విప్....





**ఆలేరు నవంబర్ 13. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గానికి చెందిన పలువురి వివాహాలు గురువారం నాడు వేరు వేరు ప్రాంతాలలో జరిగాయి. ఈ వివాహ మహోత్సవానికి ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వధూవరుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు....

## గోద యాదగిరి ఆశయ సాధన కోసం ముందుకు సాగుదాం

ప్రభుత్వ విప్ బీర్ల....



**యాదగిరిగుట్ట నవంబర్ 13. (అఖండభూమి న్యూస్):** తన యావత్ జీవితాన్ని ప్రజా పోరాటాలకు అంకితం చేసిన సిపిఐ నాయకులు గోద యాదగిరి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పిలుపునిచ్చారు. గురువారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టంలోని గుండ్లపల్లి గ్రామంలో అమరజీవి గోద యాదగిరి 26వ వర్ధంతి సభకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొనిఅమరజీవి యాదగిరి చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యాదగిరి నమ్మిన సిద్ధాంతం కోసం తుది శ్వాస వరకు పనిచేసిన గొప్ప క్రమశిక్షణ గల నాయకులు అని కొనియాడారు. ఆయన పోరాటాలు, ఆశయాలు నేటి యువతకు మార్గదర్శకం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు...

# కుటుంబ సభ్యుల పాత కులపత్రాన్ని ప్రామాణికంగా చేసుకొని కులం సర్టిఫికేట్ మంజూరు చేయాలి

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల దరఖాస్తు తేదీని పొడగించాలి

ఎంసిపిఐ(యూ)పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్

జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ డిమాండ్





**బెల్లంపల్లి నవంబర్ 13(అఖండ భూమి న్యూస్):** గురువారం భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య)(ఎంసిపిఐ(యు)పార్టీ ఆధ్వర్యంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల దరఖాస్తు తేదీని పొడిగించాలని,కుటుంబ సభ్యుల పాత కుల పత్రాన్ని ప్రామాణికంగా చేసుకొని కులం సర్టిఫికేట్ మంజూరు చేయాలని బెల్లంపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఎ.ఒ,మండల తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ కృష్ణ లకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ,డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు దరఖాస్తు ప్రక్రియ మొదలు పెట్టడం వల్ల కుల, ఆదాయ(క్యాస్ట్,ఇన్కమ్)ధ్రువీకరణ పత్రాలుదరఖాస్తుకు జత చేయాలనే నిబంధన ఉండటంవల్ల చాలామంది నిరుపేదలు,చదువు లేని వారు తాసిల్దార్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని,వీరికి గతంలో కుల,ఆదాయ ధ్రువీకరణ పత్రాలు లేకపోవడం వల్ల వారి కుటుంబ సభ్యులైన కూతురు,కుమారుడి తాసిల్దార్ జారీ చేసిన కుల,ఆదాయ ధ్రువీకరణ పత్రాల జిరాక్స్ లను దరఖాస్తుతో పొందుపరిచినప్పటికీ లాయర్ అఫిడవిటి,గెజిటెడ్ సంతకాలు కావాలంటూ లేకుంటే సర్టిఫికెట్స్ రిజెక్ట్ అవుతాయంటూ చెప్పడం వల్ల చాలామంది ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని,ఇదే అదునుగా చేసుకొని దళారులు ప్రజల వద్ద నుండి డబ్బులు తీసుకుంటున్నారని,ఇక్కడ నూటికి 90 శాతం మంది ప్రజలు రెక్కాడితేనే డొక్కాడే కూలి,నాలి చేసుకొని బ్రతికే నిరుపేదలని 200 నుండి 500 రూపాయలు లాయర్ అఫిడవిటి తీసుకుంటున్నారని,డబ్బులు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారని,కాబట్టి ప్రజలపై ఆర్థిక భారం పడకుండా కుటుంబ సభ్యుల పాత కులం సర్టిఫికెట్ ప్రామాణికంగా చేసుకొని కులం సర్టిఫికెట్స్ మంజూరు చేయాలని అన్నారు.వెంటనే బెల్లంపల్లి తాసిల్దార్ స్పందించి కుటుంబ సభ్యుల పాత కులం సర్టిఫికెట్స్ దరఖాస్తుతో జత పరిస్తే సరిపోతుందని, ఎటువంటి లాయర్ అఫిడవిటి పెట్టనవసరం లేదని,అఫీటవిటి పెట్టాలని ఎవరు ప్రజలను ఇబ్బంది పెట్టకూడదని కార్యాలయ సిబ్బందికి చెప్పడం జరిగింది.వెంటనే మా ఎంసిపిఐ(యు)పార్టీ విజ్ఞప్తికి స్పందించి ప్రజలపై ఆర్థిక భారం పడకుండా చర్యలు తీసుకున్న బెల్లంపల్లి తాసిల్దార్ కు బెల్లంపల్లి ప్రజల తరపున పార్టీ తరపున ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలోఎంసిపిఐ (యు)పార్టీ పట్టణ కార్యదర్శి ఆరేపల్లి రమేష్, నాయకులు పోలోజు రామకృష్ణ, శ్రీనివాస్,సురేష్ తదితరులు పాల్గొన్నారు...

## రైస్ మిల్లర్ల దోపిడీని అరికట్టాలి..!




రైతుల నుండి తరుగు పేరుతో కొట్టేసిన ధాన్యం మొత్తాన్ని రికవరీ చేయాలి..

సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్..

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ. జిల్లాలో రైస్ మిల్లర్లు దోపిడీని అరికట్టాలని దోపిడీ చేస్తున్న రైస్ మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైస్ మిల్లర్లలో కొందరు అన్నదాతలను నిలువునా దోపిడీ చేస్తున్నారని వారి దోపిడిని వెంటనే అరికట్టాలని డిమాండ్ చేశారు. వరి ధాన్యం కొనుగోలు సెంటర్లనుండి అదనంగా కొందరు రైస్ మిల్లు యజమానులు 5 నుండి 8 కిలోల వరకు రైతులు నుండి తరుగు పేరుతో రైస్ మిల్లర్లు సొమ్ము చేసుకుంటున్నారని సెంటర్ నిర్వాహకులకు సైతం రైస్ మిల్లర్లు ఇబ్బందులు పెడుతున్నారన్నారు అలాంటి రైస్ మిల్లులపై విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించి అవినీతికి పాల్పడుతున్న రైస్ మిల్లులపై చర్యలు తీసుకోవాలని సెంటర్ కు సంబంధం లేకుండా నేరుగా తక్కువ ధరకు రైతుల నుండి కొనుగోలు చేస్తున్న రైస్ మిల్లులపై అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గన్ని సంచులు ఇవ్వకుండా రైతులను నష్టపరుస్తున్నారని గన్ని సంచుల ఇవ్వకుండా కోట్ల రూపాయలు సంపాదించుకుంటున్నారు. ఇలాంటి రైస్ మిల్లర్లు వారి నుండి రికవరీ చేయాలని తేమ శాతంతో నిమిత్తం లేకుండా కొనుగోలు వేగవంతం చేయాలన్నారు. బోనస్ నిధులు వెంటనే విడుదల చేయాలని ఆరు నెలలు గడుస్తున్న ఇప్పటివరకు బోనస్ డబ్బులు ఇంకా జమ చేయలేదని వెంటనే వాటిని జమ చేయాలని డిమాండ్ చేశారు. రైస్ మిల్లర్ల దోపిడి పై త్వరలో జిల్లా కలెక్టర్ దృష్టికి సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకట్ గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు ముదాం అరుణ్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి బదులు ప్రైవేట్ మెడికల్ కన్సల్టెన్సీ అని బోర్డు పెట్టండి



**భద్రాచలం, నవంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** పేద మధ్య తరగతి వారు ఏదైనా ఆరోగ్య సమస్యలు వస్తే వారి వద్ద స్తోమత లేకపోతే ఈ ప్రైవేట్ ఆసుపత్రుల దోపిడీని తట్టుకోలేక వారు ప్రభుత్వం అందించే ఉచిత వైద్యం కోసం ఏరియా ఆసుపత్రికి వెళ్తారు.కానీ ఈమధ్య ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి వెళ్లాలి అన్న కూడా దోపిడీకి గురవుతావేమో అని చాలావరకు ఆలోచిస్తున్నారు.ఎందుకంటే అక్కడ మందులు రక్త పరీక్షలు స్కానింగ్ అన్ని డ్యూటీ డాక్టర్లే బయటికి రాస్తున్నారు.వారే స్వయంగా ప్రైవేటు యాజమాన్యం వారికి ఫోన్ చేసి మరి రప్పిస్తున్నారు.అసలు ప్రైవేట్ రక్త పరీక్ష కేంద్రాలు మరియు స్కానింగ్ సెంటర్ పుస్తకాలు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఎందుకుంటున్నాయి.ఆ రక్త పరీక్ష కేంద్రాల వారు మరియు స్కానింగ్ సెంటర్ వారికి ప్రభుత్వం నుంచి గాని జిల్లా కలెక్టర్ నుంచి గాని ఏమైనా ప్రత్యేక అనుమతులు ఉన్నాయా. అసలు 200 పడకల సామర్థ్యం ఉన్న ఏరియా ఆసుపత్రిలో అన్ని రకాల రక్త పరీక్షలు చేయాలి. అలాగే ఇక్కడ ఉన్న ఎక్స్ రే మరియు స్కానింగ్ అనేది 24 గంటలు అందుబాటులో ఉండి 24 గంటలు టెక్నీషియన్లు కూడా ఉండాలి కాని అసలు రక్త పరీక్షలు ఎక్కడ చేపించుకోవాలి అనేది డ్యూటీ డాక్టర్లు ఎందుకు చెప్తున్నారు.ఏ స్కానింగ్ సెంటర్ కి వెళ్ళాలనిది కూడా ప్రైవేట్ స్కానింగ్ సెంటర్ పుస్తకాలు అసలు ఏరియా ఆసుపత్రిలో లో ఎందుకుంటున్నాయి.ఇందులో డ్యూటీ డాక్టర్ల కమిషన్ ఎంత అనేది తెలియాల్సి ఉంది. చాలావరకు అవసరం ఉన్నా లేకపోయినా వీరు రక్త పరీక్షలను మరియు స్కానింగ్ లను ప్రైవేట్ వాటికి రాస్తున్నారు. అంతేకాకుండా ఎవరు ఏ ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లాలి అనేది కూడా డ్యూటీ డాక్టర్లే సలహాలిస్తున్నారని అవసరమైతే వారే ప్రైవేట్ అంబులెన్స్ వారికి కూడా ఫోన్ చేసిన రప్పిస్తున్నారు ఇలాంటి సందర్భాలలో ఆసుపత్రికి వచ్చే రోగులు గాని బాధితులు గాని ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చినా కూడా డబ్బులు ఖర్చవుతున్నాయని అసలు ఆసుపత్రిలో ఉన్న సౌకర్యాలను ఎందుకు వాడుకలోకి తీసుకొని రావడం లేదు అని,అలాగే రక్త పరీక్షలు ఎందుకు బయటకు పంపిస్తున్నారు 200 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో అవి ఎందుకు చేయడం లేదు అనేది తెలియాల్సి ఉంది. అలాగే స్కానింగ్ కూడా ఉన్నప్పటికీ దానిని 24 గంటలు ఎందుకు అందుబాటులోకి తీసుకొని రావడం లేదని దానిని అందుబాటులోకి తీసుకురావలసి ఉంది. సిబ్బంది కొరత ఉంటే ఎవరు వారిని తెప్పించుకోవాలి. రెగ్యులర్ సిబ్బంది లేకపోతే కాంట్రాక్ట్ పద్ధతిలో నియమకాలు చేపట్టి అన్ని పరీక్షలు స్కానింగ్లు వాడుకులకు తీసుకుని రావాలి అని అసలు ప్రభుత్వం ఏరియా ఆసుపత్రి అంటేనే అన్ని రకాల సదుపాయాలు అన్ని రకాల పరీక్షలు స్కానింగ్లు సర్జరీలు డాక్టర్లు 24 గంటలు అందుబాటులో ఉండాలి. అలాంటిది వీటికి ఒక సమయం కేటాయించడం ఏంటి అనేది కూడా విచారణ చేపట్టాలి. ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ ప్రైవేట్ మెడికల్ దందా కు సహకరిస్తున్న సిబ్బందిని ఎటువంటి పక్షపాతం లేకుండా వారి మీద చర్యలు తీసుకోవాలి

### – డిసిహెచ్ఎస్ మరియు డి ఎం హెచ్ ఓ సంయుక్తంగా విచారణ చేపట్టాలి

ప్రభుత్వ ఆసుపత్రిలో జరుగుతున్నటువంటి ఈ దందాకు సహకరిస్తున్న ప్రభుత్వ రెగ్యులర్ మరి కాంట్రాక్టు ఉద్యోగుల మీద చర్యలు విచారణ చేపట్టి డిసిహెచ్ఎస్ వారు ఎంత స్థాయిలో ఉన్న వారి మీద కఠిన చర్యలు తీసుకోవాలని అదేవిధంగా వేరే ఆసుపత్రిలో ప్రైవేట్ రక్త పరీక్షల కేంద్రం వారు ప్రైవేట్ స్కానింగ్ సెంటర్ వారు ఏ విధంగా వారు పుస్తకాలను అమర్చారో అలాగే ప్రైవేట్ మెడికల్ వారు మరియు ప్రభుత్వ వైద్య సిబ్బంది ఏర్పరచుకున్న ఒప్పందం ఏంటి అనేది విచారణ చేసి అటువంటి ప్రైవేట్ మెడికల్ వ్యవస్థ మీద కూడా చర్యలు చేపట్టాలని,ఇద్దరు అధికారులు కలిసి ఉచిత వైద్యంతో పాటు ఉచిత పరీక్షలు స్కానింగ్ ప్రజలకు అందించాలని కోరుకుంటున్నాం.

# గ్రామాలలో పేరుకుపోయిన ప్రజా సమస్యలను పరిష్కరించాలి



సిపిఎం రాష్ట్ర నాయకులు కొండమడుగు డిమాండ్....





**భువనగిరి నవంబర్ 13. (అఖండభూమి న్యూస్):** గత 20 నెలలుగా స్థానిక సంస్థలకు ప్రజాప్రతినిధులు లేక గ్రామాలలో అనేక సమస్యలు పేరుకుపోయి, పరిష్కరించే నాథుడే లేక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సిపిఎం రాష్ట్ర నాయకులు కొండమడుగు నరసింహ అన్నారు. గురువారం నాడు సిపిఎం జిల్లా కమిటీ పిలుపుమేరకు యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలంలోని అనాజిపురం, చీమల కొండూరు గ్రామాలలో నిర్వహించిన ఇంటింటి సర్వే కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ వెంటనే ప్రభుత్వం గ్రామాలలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం తగిన నిధులు కేటాయించి, సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం గ్రామపంచాయతీల ఎన్నికల నిర్వహించకపోవడం వలన స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడం వలన స్థానిక సంస్థల పాలకమండలీలు లేకపోవడంతో ప్రత్యేక అధికారుల పాలనలో ప్రజల సమస్యలు పరిష్కారం కావడంలేదని ఆరోపించారు. గ్రామాలలో ప్రధానంగా మురికి కాలువలు, విద్యుత్ విధి దీపాలు, రోడ్ల లాంటి మౌలిక వసతులు కూడా పరిష్కారం చేసే పరిస్థితులలో పంచాయతీ కార్యదర్శులు లేరని అన్నారు. కార్యదర్శులను సమస్యలు పరిష్కారం చేయమంటే నిధులు లేవని చెప్పడం తప్ప పనులు చేసే పరిస్థితుల్లో లేరని ఆరోపించారు. ప్రభుత్వం అనేక వాగ్దానాలు ప్రజలకు ఇచ్చి, అధికారం చేపట్టిన అనంతరం అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందాలని విమర్శించారు. గ్రామాలలో ఇండ్లు, ఇండ్ల స్థలాలు, పెన్షన్ లాంటి సమస్యలను ప్రజలు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ప్రభుత్వం ఇస్తానన్న ఉచిత విద్యుత్తు కూడా అందరికీ ఇవ్వడం లేదని అన్నారు. ఏ చిన్న సమస్య వచ్చినా గ్రామంలో ప్రజలు ఎవరికి చెప్పాలను తెలియక అయోమయానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను తెలుసుకునే నాథుడు లేక గ్రామాలలో సమస్యలు పేరుకుపోతున్నాయని వివరించారు. వెంటనే స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించి, తగిన నిధులు కేటాయించి, గ్రామాలలో పేరుకుపోయిన మౌలిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే ఆధారంగా వచ్చిన సమస్యలపై రానున్న కాలంలో పోరాటాల నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మాజీ మండల కార్యదర్శి డాక్టర్ బొల్లపల్లి కుమార్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఎదునూరి మల్లేశం, మండల నాయకులు అబ్దుల్లాపురం వెంకటేష్, కొండపురం యాదగిరి, అనాజిపురం శాఖ కార్యదర్శి ఏదునూరి వెంకటేష్, చీమల కొండూరు కార్యదర్శి బోడ ఆంజనేయులు, ఆయా గ్రామాల కు చెందిన పార్టీ నాయకులు బోల్లెపల్లి స్వామి, వెంకటస్వామి, పరమేష్, గంగాధరి భాను ప్రకాష్, నోముల జ్యోతి, రాగుల కిష్టయ్య, రాగిరి మల్లయ్య, పల్లెర్ల లాలయ్య, ములుగు రాములు, ముత్తమ్మ, మాతమ్మ, తదితరులు పాల్గొన్నారు...

## బీసీల ధర్మ పోరాట దీక్షలో పాల్గొన్న ప్రభుత్వ విప్....





**భువనగిరి నవంబర్ 13. (అఖండభూమి న్యూస్):** బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేస్తున్న కుట్రలను బీసీలు రాజకీయాలకు అతీతంగా సంఘటితమై తిప్పికొట్టాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పిలుపునిచ్చారు. గురువారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో బీసీల ధర్మ పోరాట దీక్షలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రిజర్వేషన్లు ఎవరిచ్చే భిక్ష కాదని ఇది మా హక్కు అనే నినాదంతో బీసీలు ఉద్యమించాలని సూచించారు. బిసిలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42% రిజర్వేషన్లు పెంచడానికి పార్లమెంట్ లో రాజ్యాంగ సవరణచేసి తొమ్మిదవ షెడ్యూల్ చేర్చాలనిఈ సందర్భంగా ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం కృషి చేయకుంటే కేంద్ర ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నేతలు, తదితరులు పాల్గొన్నారు.....

